జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :01 పేజీలు 8 వెల : 5 మంగళవారం 23 సెప్టెంబర్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

టారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో
# గేమ్‌ఛేంజర్

**జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్**
**మేడిన్ ఇండియా మరింత బలోపేతం**
**స్వదేశీ వస్తువులనే వినియోగించాలి**
**జిఎస్టీ లాభాలపై కరపత్రాలతో ఇంటింటి ప్రచారం**
**అసెంబ్లీలో వెల్లడించిన సిఎం చంద్రబాబు నాయుడు**

**ఎంఎస్‌ఎంఈలకు ఊపు వస్తుంది. మేక్ ఇన్ ఇండియాకు దోహదం చేస్తుంది. మన బ్రాండ్‌లు అంతర్జాతీయ బ్రాండ్‌లు అవుతాయి. సెల్ఫ్ రిలయంట్ ఎకానమికి ఇది దోహదం చేస్తుంది. భారతీయ ఉత్పత్తులను కొంటే అది కేవలం ఒక లావాదేవి మాత్రమే కాదు అది మన సమాజ అభివృద్ధికి హామీ'అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.. ఇంటింటికీ జీఎస్టీ కరపత్రాలు తీసుకెళ్ల అగ్రికల్చర్, ఇతర అంశాల్లో ఎలా లబ్ధి కలుగుతుందో వివరిస్తాం. జీఎస్టీ సవరణలతో డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం.**

**అమరావతి:** జీఎస్టీ సంస్కరణల తో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ.8వేల కోట్ల లాభం వస్తుందని తెలిపారు. స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు. సోమవారం జీఎస్టీ సంస్కరణలపై ఏపీ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడారు . గృహోపయోగ వస్తువుల వినియోగం బాగా పెరుగుతోందని చెప్పుకొచ్చారు. దేశీయ ఉత్పత్తులు కొనాలని.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశానిర్దేశర చేశారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగు వారాల్లో జీఎస్టీపై 65 సమావేశాలు ఏపీలో నిర్వహిస్తామని వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్ అని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాల్లో అనేక మార్పులు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వర్ణాంధ్ర దిశగా ముందుకెళ్లేందుకు జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. జీఎస్టీపై ఓ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అని ప్రధానమంత్రి నరేంద్ మోదీ చెప్పారు. జీఎస్టీ ఫలితాలు పేదలకు అన్నివర్గాల స్టేక్ హోల్డర్‌లకు చేర్చాలి. దీనికి 30 రోజులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. దీని అమలుకు ఒక కమిటీ- వేశాం. హెచ్‌ఆర్డీ మంత్రి లోకేష్ , ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌లతో ఈ కమిటీ- వేశాం. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త దశకు నాంది పలుకుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఏపీకి సంబంధించి ప్రగతిశీల విధానాల ద్వారా పేదల, మధ్యతరగతి జీవితాలను మార్చాలి. దీనికి సూపర్ జీఎస్టీ, సూపర్ సిక్స్, పీ4లు ఏపీని స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తాయి. ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికి బెనిఫిట్ వస్తుంది. మన రాష్ట్రానికి రూ.8వేల కోట్ల లబ్ధి ఉంటుంది. చిన్న వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుంది. ఎంఎస్‌ఎంఈలకు ఊపు వస్తుంది. మేక్ ఇన్ ఇండియాకు దోహదం చేస్తుంది.



## మహారాష్ట్ర, యూపిలను
# మించాలి

ఆదాయం వచ్చే పంటలకు ప్రోత్సాహం

25 లక్షల హెక్టార్లకు హార్టికల్చర్ పెంపు

వ్యవసాయరంగంపై చర్చలోసిఎం చంద్రబాబు

వ్యవసాయాన్ని జగన్ నిర్లక్ష్యం చేశారన్న అచ్చన్నాయుడు

2లో..



# కాలుష్యకారక
## పరిశ్రమలపై దృష్టి పెట్టాల్సిందే

పారిశ్రామివేత్తలు పారిపోయేలా ఉండరాదు

పిసిబిని అడ్డం పెట్టుకుని వ్యక్తిగత ప్రయోజనాలు

అధికారులను అప్రమత్తం చేసిన డిప్యూటి సిఎం పవన్

2లో..

# పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణ

**చోరీ జరిగిన మరుసటి రోజే ఛార్జీషీట్**
**అంతా అనుమానంగా ఉందన్నమంత్రి లోకేశ్**
**ప్రైవేట్ మెడికల్ కాళాశాలలపై పిపిపి విధానం**

అమరావతి: పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణకు నియమిస్తామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పరకామణి చోరీ దొంగలను దేవుడు కూడా వదలలేదని.. అందుకనే బయటకు వచ్చిందన్నారు. సోమవారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. అసలు తిరుమల ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడటం ఏమిటి.. అసలు నెయ్యిలో నెయ్యే లేదని తేల్చారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 29 ఏప్రిల్ 2023న రాత్రి 11 గంటలకు తిరుపతి పరకామణిలో చోరీ జరిగిందని.. మరుసటి రోజు వెంటనే చార్జిషీట్ వేశారని.. అంటే వెంటనే



చార్జిషీట్ సిద్ధం చేసుకున్నారని తెలిపారు. పైగా ఇంత పెద్ద నేరానికి 41 సీఆర్‌పీసీ నోటీస్ ఇచ్చారన్నారన్నారు. ఇప్పుడు దేవుడే బయటకు తీశారని అన్నారు.

మెడికల్ కళాశాలలు ప్రైవేట్‌పరం చేయడం లేదని.. కేవలం పీపీపీ మోడ్‌లో వెళ్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. రోడ్లు కూడా అదే విధానంలో చేస్తున్నామని అన్నారు. పులివెందులలో జగన్ కనీసం కాలేజీ కట్టలేదన్నారు.

దీనిపై అసెంబ్లీ, శాసన మండలిలో ప్రభుత్వ వైఖరి స్పష్టం చేస్తామని చెప్పారు.



2లో..

# ఆక్రమనల తొలగింపులో వెనక్కి తగ్గం

ఆక్రమణల నుంచి మొత్తం

923 ఎకరాల రక్షణ

హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడి

హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు- తెలిపారు.

# పేదల ఇళ్లపై బుల్డోజర్లు



2లో..

కాంగ్రెస్‌ను నమ్మినందుకు నిండా మునిగారు

బిఆర్ఎస్ అధ్యక్షుడు కెటిఆర్

సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ ఆదివారం సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు- వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు.



2లో..

## దమ్ముంటే బిల్డర్లు...నాయకులు
# ఆక్రమణలు కూల్చండి

పేదల ఇల్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తారా

ఇందిరమమ రాజ్యం అంటూ పేదల గూడును కూలుస్తారా

పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త

గాజుల రామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఈటెల

బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు-, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

## బంగారం ధరలు మరింత ప్రియం



న్యూఢిల్లీ: బంగారు ధరలు మాత్రం పైపైకి వెళ్లిపోతున్నాయి. ధరలు తగ్గితే కొందామనుకుంటున్న గోల్డ్ ప్రియులకు రోజురోజుకు ధరలు షాకిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో ధరలు దూసుకుపోతున్నాయి. దీంతో పసిడి ప్రియులకు బంగారం కొనడం కలగానే మారిపోయేలా ఉంది. సోమవారం తులం గోల్డ్ ధరపై రూ.430 పెరిగింది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరిగింది. దీంతో బంగారం ప్రియులు వామ్మో.. అంటూ గుండె మీద చేయి వేసుకుంటున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.430 పెరగడంతో రూ.1, 12, 580 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.400 పెరగడంతో రూ.1, 03, 200 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.330 పెరగడంతో రూ.84,440 దగ్గర అమ్ముడవుతుంది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరగడంతో రికార్డ్ స్థాయిలో రూ. 1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక చెన్నైలో రూ. 1,48,000 అమ్ముడవుతుండగా.. ముంబై, ఢిల్లీ, బెంగళూరులో మాత్రం రూ.1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## ఆక్రమనల తొలగింపులో వెనక్కి తగ్గం



హైదరాబాద్: ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామని హైడ్రా (ఐ÷ూసశ) కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు- తెలిపారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని చెప్పారు. ఆరు చెరువులకు పూర్తిగా పునరుజ్జీవం కల్పించినట్లు- వివరించారు. గాజులరామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. ఆదివారం అక్కడి ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలనే తొలగించాం. ఇందులో నకిలీ పట్టాలు తీసుకుని నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించాం. ప్రస్తుతం 51 డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయి. త్వరలోనే 72కు పెంచుతాం. నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీ-మ్స్ ఉన్నాయి. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నాం. వాటిలో పూడిక తొలగింపును ముమ్మరం చేశాం. వర్షం నీరు చెరువుల్లోకి వెళ్లే పరిస్థితి, నీరు నిల్వ చేసే పరిస్థితి లేదు. కాంక్రీ-టైజేషన్ వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదు. అధిక కాలుష్యం వల్ల నగరాల్లోనే వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. భవిష్యత్ అంతా యువతరానిదే కాబట్టి పార్కులు, చెరువుల గురించి జన్ జడ్ ఆలోచించాలని రంగనాథ్ సూచించారు.

## తెలంగాణ సాధనలో సింగరేణిది ప్రత్యేక పాత్ర



హైదరాబాద్: తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు ప్రత్యేక పాత్ర పోషించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణి కార్మికుల భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎప్పటికి గుర్తుంచు కుంటుందని అన్నారు. సింగరేణి కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది ప్రభుత్వం. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించింది సర్కార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మూతపడుతుందన్న దశలో సింగరేణిని కాకా వెంకటస్వామి ఆదుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో బొగ్గు ఉత్పత్తి మొత్తని స్తంభింపచేసి అప్పటి ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చినట్లు గుర్తు చేశారు. దేశంలో వెలుగులు విరాజిల్లుతున్నాయంటే.. సింగరేణి కార్మికులు ఉత్పత్తి చేసిన బొగ్గు కారణమని అన్నారు సీఎం రేవంత్. నిరంతరం కష్టపడి రాష్ట్ర ఆదాయంలో, దేశ ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను సంస్థకు వచ్చిన లాభాల్లో భాగస్వామ్యం చేస్తోందని అన్నారు. ఒకప్పుడు సింగరేణి సంస్థ నష్టాల్లో కూరుకుపోయి మూతపడే దశలో ఉన్నప్పుడు కాకా వెంకటస్వామి కేంద్రంతో మాట్లాడి సంస్థను ఆదుకున్నారని అన్నారు. అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడకుండా లాభాల్లో నడుస్తుందని అన్నారు సీఎం రేవంత్.ఇప్పుడు సంస్థకు వచ్చిన లాభాల్లో కార్మికులకు వాటా ఇస్తూనే.. కార్మికుల భవిష్యత్తు కోసం చర్యలు చేపట్టామని అన్నారు. కార్మికులకు పండగ బోనస్ తో పాటు- భవిష్యత్ పెట్టు-బడుల కోసం కూడా నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా పండగ బోనస్ ఇస్తున్నామని తెలిపారు సీఎం రేవంత్. సింగరేణి సంస్థ కార్పొరేట్ సంస్థలతో పోటీ పడి ఎదగాలని ఆకాంక్షించారు సీఎం రేవంత్.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక



న్యూఢిల్లీ: అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదికపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పైలట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఈ నివేదికపై ఊహాజనిత కథనాలు దురదృష్టకరమని, అది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కు నోటీసులు ఇచ్చింది. జూన్ నెలలో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు- ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు- ఆ నివేదికలో వివరించింది. దర్యాప్తు కొనసాగుతోందని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది. ఆ తర్వాత అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారంటూ ఊహాజనిత వార్తలు ప్రచురించాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇటు-వంటి చర్యలు బాధ్యతారాహిత్యంతో కూడినవని అప్పట్లో ఏఏఐబీ ఖండించింది. ఈనేపథ్యంలో స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషనర్ల తరపు న్యాయవాది వాదించారు. అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు ÷-లఫైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతించాలని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందించింది.న్యాయపరమైన, నిష్పాక్షిక దర్యాప్తు వరకు చూసుకుంటే అది ముఖ్యమే. కానీ ఆ వివరాలన్నీ బహిర్గతం చేస్తే.. పాడ్‌కాస్టుల్లో కొత్త సిద్ధాంతాలు అల్లేస్తారు. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే.. అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఒకవేళ.. తుది నివేదికలో ఆ పైలట్ పేరు లేకపోతే.. అప్పుడు ఏం చేస్తాం అని ప్రశ్నించింది.

# పేదల ఇళ్లపై బుల్డోజర్లు



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పేదలు కట్టుకున్న గూళ్లను కూల్చేస్తే వారు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. తాజా కూల్చివేతలపై ఆయన మండిపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ ఆదివారం సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు- వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు.

భారత రాష్ట్ర సమితి కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసింది. ఆయనకు మళ్లీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాది. నిన్న మోదీ హెచ్1 బీ వీసా గురించి మాట్లాడతారని ఆశించాం. దాని గురించి మాట్లాడకుండా జీఎస్టీ పండగ అని చెప్పారు. నిన్నటి వరకు రక్తం తాగి.. ఇప్పుడు పండగ చేసుకో అంటు-న్నారు. జీఎస్టీ పేరు మీద 8 ఏళ్ల పాటు-

ప్రజల నుంచి ఎంతో

# నగరంలో మరోమారు కుంభవృష్టి



**హైదరాబాద్:** రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుముకున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు- అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు- జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చీబౌలి, హై-టె-క్ సిటీ-, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాం నగర్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్-రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనంఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న మయన్మార్-దక్షిణ బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లోనున్న తమిళనాడును ఆనుకొని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళశారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.

# దమ్ముంటే బిల్డర్లు...నాయకులు ఆక్రమణలు కూల్చండి

మేడ్చల్: హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళు కూల్చారని ధ్వజమెత్తారు.గాజుల రామారంలో బ్రోకర్లు ఉంటే అరెస్ట్ చేయండి.. డబ్బులు రికవరీ చేయండి... కానీ పేదల జీవితాలతో ఆడుకోవద్దని కోరారు. పేదల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతాపం చూపొద్దని హితవు పలికారు. సోమవారం ఈటెల కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు-, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా రూ.2500, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ పేదల గూడును మాత్రం చెదరగొడుతున్నారని మండిపడ్డారు. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి మీదనో కోపంతోని పేదల ఇళ్లను కూల్చవద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను హైడ్రా కూలగొట్టింది. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటు-న్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటు-న్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు. కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేసి కాళ్లు, చేతులు పొగొట్టు-కొని మరీ పేదలు ఇక్కడ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 గజాల గుడిసెల్లో ఉండే వారి మీదనా హైడ్రా ప్రతాపమని హెచ్చరించారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్లుగా.. దొంగ దెబ్బ తీసినట్లు-.. పదుల సంఖ్యలో జేసీబీలు పెట్టి ఆదివారం వచ్చి పేదల ఇళ్లను కూలగొట్టారని ఫైర్ అయ్యారు. ఇళ్లను కూలగొట్టడంతో నిన్న రాత్రి అంతా ఆ పిల్లలతో వర్షంలోనే తడుస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు- స్తంభాలు కూలగొట్టి, కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు లేకుండా చేశారని మండిపడ్డారు.

ఇక్కడి పేదల దీనాస్థితి చూసైనా కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించాలని హితవు పలికారు. బ్రోకర్లను ఉరి తీయండి, అరెస్ట్ చేయండి.. కానీ 40 ఏళ్ల నుంచి ఇక్కడ ఉంటు-న్న పేదల ఇళ్లను కూలగొట్టి ఆడబిడ్డలకు బతుకమ్మ సంబరాలు లేకుండా చేసి వారి కన్నీటిని చూశారని ధ్వజమెత్తారు.

రూ. 15 వేల కోట్ల స్థలాలు కాపాడామని హైడ్రా అధికారులు అంటు-న్నారని.. కానీ ఇక్కడ ఉంది 300 గుడిసెలు, పేదల ఇళ్లని చెప్పుకొచ్చారు. పేదల ఇళ్లని కూలగొట్టి రూ.15 వేల కోట్ల స్థలాలు కాపాడామని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడానికి సిగ్గు ఉందా అని ఫైర్ అయ్యారు. ఇప్పటికైనా బస్తీ వాళ్లతో ప్రభుత్వం మాట్లాడాలని సూచించారు.

## మహారాష్ట్ర, యూపిలను మించాలి

అమరావతి:ఆదాయం వచ్చే పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అరటి, మిరప, మామిడి, పూలు, టమాటో, బత్తాయి, ఆయిల్‌పామ్, మిరియాలు, నిమ్మ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. వచ్చే ఐదేళ్లలో హార్టీకల్చర్‌ను 25 లక్షల హెక్టార్లకు పెంచేలా చర్యలు చేపట్టామని చెప్పారు. మరో పదేళ్లలో మహారాష్ట్ర, యూపీని అధిగమించి.. ఏపీ నెంబర్‌వన్ కావాలని ఆకాక్షించారు. వ్యవసాయరంగంపై సిఎం చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడారు. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారని సీఎం చెప్పుకొచ్చారు. ఏపీ అసెంబ్లీలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడిన అనంతరం వ్యవసాయంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రానికి 41 శాతం ఆదాయం సేవారంగం నుంచి వస్తుంది. ఆదాయం వచ్చే పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నాం. పశుసంపదపై 19 లక్షల కుటుంబాలు ఆధారపడ్డాయి. పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తి మరింత పెరగాలి. స్వయం సహాయక సంఘాల మహిళల ఆదాయం పెంచుతున్నాం. 157 గోకులాలు వస్తున్నాయి, పశువులకు హాస్టళ్లు తెస్తున్నాం. గోకులాలకు గడ్డి కూడా సరఫరా చేస్తాం. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. రాయలసీమలో హార్టీకల్చర్, మైక్రో ఇరిగేషన్ రావాలనేది నా ఆకాంక్ష. హార్టీకల్చర్‌లో 21 శాతం వృద్ధి రేటు- సాధించాం. హార్టీకల్చర్ అభివృద్ధి పై మా ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. అరటి, మిరప, మామిడి, పూలు, టమాటో, బత్తాయి, ఆయిల్‌పామ్, మిరియాలు, నిమ్మ సాగును ప్రోత్సహిస్తున్నాం. వచ్చే ఐదేళ్లలో హార్టీకల్చర్‌ను 25 లక్షల హెక్టార్లకు పెంచేలా చర్యలు తీసుకున్నాం. మరో పదేళ్లలో మహారాష్ట్ర, యూపీని అధిగమించి మనం నెంబర్‌వన్ కావాలి' అని సీఎం అన్నారు. అసెంబ్లీలో వ్యవసాయ రంగంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. ఏపీలో ఎరువులు, యూరియా సమస్యలను అధిగమించామని తెలిపారు. యూరియాపై రైతులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని చెప్పుకొచ్చారు. 7.86 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు-లో ఉంచామని తెలిపారు మంత్రి అచ్చెన్నాయుడు.ఇప్పటికే 6.90 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని స్పష్టం చేశారు. ఇంకా 97 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని వెల్లడించారు. రైతు సేవా కేంద్రాల్లో 70 శాతం యూరియా పంపిణీ చేస్తున్నామని వివరించారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రబీపంటకు పైసా కూడా బీమా ఇవ్వలేదని విమర్శించారు. మళ్లీ ఇప్పుడు సిగ్గులేకుండా రైతుల గురించి జగన్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు.

డ్రిప్, స్పిం÷-రక్లర్ల వినియోగంలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి అవార్డు ఇచ్చిందని గుర్తుచేశారు. డ్రిప్, స్పిం÷-రక్లర్లు కావాలని కోరిన వారికి 24 గంటల్లోగా ఇస్తున్నామని తెలిపారు. అన్నదాతలు అనేక ప్రాంతాల్లో నానో యూరియా వాడి అధిక దిగుబడులు తెస్తున్నారని చెప్పుకొచ్చారు. ఐదేళ్లపాటు- జగన్ ప్రభుత్వం వ్యవసాయశాఖను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయశాఖకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రూపాయి కూడా వాడలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర పథకాలన్నీ వాడుకుంటు-న్నామని ఉద్ఘాటించారు. రైతులకు అన్ని రకాలుగా మేలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రబీపంటకు పైసా కూడా బీమా ఇవ్వలేదని విమర్శించారు. మళ్లీ ఇప్పుడు సిగ్గులేకుండా రైతుల గురించి జగన్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు. డ్రిప్, స్పిం÷-రక్లర్ల వినియోగంలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి అవార్డు ఇచ్చిందని గుర్తుచేశారు. డ్రిప్, స్పిం÷-రక్లర్లు కావాలని కోరిన వారికి 24 గంటల్లోగా ఇస్తున్నామని తెలిపారు. అన్నదాతలు అనేక ప్రాంతాల్లో నానో యూరియా వాడి అధిక దిగుబడులు తెస్తున్నారని చెప్పుకొచ్చారు. ఐదేళ్లపాటు- జగన్ ప్రభుత్వం వ్యవసాయశాఖను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయశాఖకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రూపాయి కూడా వాడలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర పథకాలన్నీ వాడుకుంటున్నామని ఉద్ఘాటించారు. రైతులకు అన్ని రకాలుగా మేలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## కాలుష్యకారక పరిశ్రమలపై దృష్టి పెట్టాల్సిందే

అమరావతి: పీసీబీని అడ్డుపెట్టుకొని వ్యక్తిగత ప్రయోజనాలు పొందాలని భావించే వారి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే.. కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. కానీ, పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని తెలిపారు. అటవీ, పర్యావరణశాఖ ముఖ్య కార్యదర్శితో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో పవన్ సమావేశమయ్యారు. తెదేపా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేసిన ఆరోపణలపై మరోసారి సమీక్షించారు. గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలు చోటు- చేసుకున్నాయని గుర్తు చేశారు. ఎల్జీ పాలిమర్స్ లాంటి సంస్థలలో చోటు- చేసుకున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. విశాఖ ప్రాంతంలో ఫార్మా సంస్థలు ఉన్నాయని, వాటిలో కాలుష్య నియంత్రణ నిబంధనల అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనల అమలులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిన తొలి రోజుల్లోనే పీసీబీపై సమీక్షించి దిశా నిర్దేశర చేశామని వ్యాఖ్యానించారు. భావితరాలకు సాధ్యమైనంత స్వచ్ఛమైన గాలి, నీరు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలిని బలోపేతం చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది విధులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పీసీబీని అడ్డుపెట్టు-కొని వ్యక్తిగత ప్రయోజనాలను పొందాలని భావించేవారి విషయంలో జాగరూకతతో వ్యవహారించాలని దిశానిర్దేశర చేశారు. ఏపీలో పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే... కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశర చేశారు పవన్ కల్యాణ్. అలా అని పారిశ్రామికవేత్తలను పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని చెప్పుకొచ్చారు.

# ఐలమ్మ కాలనీ జ్యోతి బస్ కాలనీ సుందరయ్య కాలనీ లోని ప్రతి కుటుంబానికి పొజిషన్ సర్టిఫికేట్ ఇవ్వాలి.

**పక్కా బిల్డింగులు మంజూరు చేయాలి.**

**తక్షణం స్మశానవాటిక ఏర్పాటు చేయాలి.**

**ప్రతి కుటుంబానికి బే షరతుగా కరెంట్ మీటర్లు ఇవ్వాలి.**

**రెవిన్యూ డివిజన్ ఆఫీస్ ఎదుట మహా ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.**

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 18 వ 20,21 వార్డు, పుచ్చలపల్లి సుందరయ్య నగర్ ఐలమ్మ కాలనీ జ్యోతి బస్ కాలనీ మహమ్మద్ కాలనీ ప్రజలు లో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం బద్వేలు పట్టణ కమిటీ బద్వేల్ రూరల్ కమిటీ పట్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో, సిఐటి ఆఫీసు నుండి రెవిన్యూ డివిజనల్ ఆఫీస్ వరకు ప్రదర్శనగా వెళ్లి, ధర్నా నిర్వహించారు.
సిపిఎం జిల్లా కార్యదర్శి ధర్నా ఉద్దేశించి మాట్లాడుతూ... భారతదేశ మొదటి ప్రతిపక్ష నాయకులు, కమ్యూనిస్టు గాంధీగా పిలవబడ్డ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య పేరుతో 2001 డిసెంబర్లో "భూ పోరాటం" నిర్వహించి, సిపిఎం నాయకులు, కార్యకర్తలు 18 రోజులు సెంట్రల్ జైలు జీవితం అనుభవిస్తే, 3600 కుటుంబాలకు ఇళ్లస్థలాలు పంపిణీ జరిగిందని, ఐలమ్మ కాలనీ జ్యోతి బస్ కాలనీ నాటికే ఆ భూమిలో ఉన్న భూకబ్జా దారుల నకిలీ పట్టాలన్నిటిని, తర్వాత కాలంలో రెవెన్యూ అధికారులు రద్దు చేశారన్నారు. 2025 నాటికి 4 రాష్ట్ర ప్రభుత్వాలు, మూడు రాజకీయ పార్టీల పరిపాలన మారినా? ఏడు మంది సీ.ఎం.లు మారినా? 9 మంది కలెక్టర్లు మారినా? 15 మంది ఎమ్మార్వోలు మారినా? ఇప్పటికీ పి.ఎస్.నగర్ ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు పూర్తిగా అందడం లేదన్నారు. భారత రాజ్యాంగం చే గుర్తించబడ్డ ట్రాన్స్ఫర్ ఆఫ్ ప్రాపర్టీ యాక్ట్ ప్రకారం 12 సంవత్సరాలు ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వ్యక్తులు ఉంటే ఆ భూమి వారికి పట్టాగా ఇవ్వాలని చట్టం చెప్తున్నా ఇప్పటివరకు పట్టాలు ఎందుకు మంజూరు చేయలేదని వారు ప్రశ్నించారు. పి ఎస్ నగర్ అభివృద్ధి కొరకు ప్రజలందరూ పోరాటమార్గా నేర్చుకోవాలని, పాలకుల, అధికారుల పై ప్రజా ఉద్యమ ఒత్తిడి పెరుగుతేనే అభివృద్ధి జరుగుతుందని వారు గుర్తు చేశారు. సీఎం గారు కామన్ మ్యాన్ గా ప్రతిరోజు వీడియోలో చెప్తున్నారని పి.ఎస్. నగర్ జ్యోతి బస్సు కాలనీ ఐలమ్మ కాలనీలోని కామన్ మ్యాన్ కష్టాలు వారి దృష్టికి స్థానిక టిడిపి నాయకులు ఎందుకు తీసుకువెళ్లడం లేదని వారు నిలదీశారు. అధికారంలోకి ఏ రాజకీయ పార్టీ వచ్చినా రాజకీయాలకు అతీతంగా ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని దానికి భిన్నంగా బద్వేల్ నియోజకవర్గంలో అధర్మం నాలుగు పాదాలపై ఉందని విమర్శించారు. అన్యాయాలకుగురయే ప్రజలు ఉద్యమ స్ఫూర్తి ఆయుధాలుగా మారకముందే ప్రజల అసంతృప్తిని తెలుసుకొని, ప్రజా రంజకంగా పరిపాలన సాగించడం మంచిదని హితవు పలికారు. బద్వేలు పట్టణం రాజకీయ చైతన్యం కలిగిన ప్రజలతో నిండిన పట్టణమని వారు గుర్తు చేశారు. బద్వేల్ పట్టణంలోని జనాభాలో 30% కమ్యూనిస్టులు వేసిన కాలనీలలో జీవిస్తున్న వాస్తవాన్ని పాలకులు ఉన్నతాధికారులు గమనించాలన్నారు. ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని స్థానిక ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే జవాబుదారీతనం లేకపోతే పాలక ప్రతిపక్ష పార్టీలకు ప్రజలు గుణపాఠం నేర్పిస్తారని హెచ్చరించారు. ధర్నా అనంతరం గోపవరం ఎమ్మార్వో త్రిభుషన్ రెడ్డి గారికి ప్రజల యొక్క ఇళ్ల స్థలాల పట్టాల దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. ఒక నెల రోజుల లోపే ఈ అప్లికేషన్ లన్ని ఆన్లైన్ చేసి ఎంక్వయిరీ కి పంపిస్తానని రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ గారు హామీ ఇవ్వడంతో ధర్నా ముగించారు..ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి శివకుమార్ జిల్లా కమిటీ సభ్యులు పి.చాన్ బాషా బద్వేల్ పట్టణ కార్యదర్శి కే శీను పట్టణ కమిటీ సభ్యులు చిన్ని సుబ్బరాయుడు శివ మోక్షమ్మ బాబు కైరోన్ బి షరీఫ్ మండల కారు కన్వీనర్ ఈ రమణయ్య గోపవరం నరసింహులు శాఖ కార్యదర్శిలు బాలమ్మ మురాప్రసాద్ మస్తాన్ బి పార్టీ సభ్యులు మహబూబ్ బాషా శ్రీను నాగార్జున సుబ్బరాయుడు గంపా సుబ్బరాయుడువెంకటేశ్వర్లు వెంకటపతి జ్ఞా నయ్య రోషమ్మ మాధవి ఫాతిమాలక్ష్మీదేవి కాంతమ్మ ఫాతిమా అంజి రాజగోపాల్ రామయ్య బాలస్వామి రత్నమ్మ సుందరయ్య కాలనీ జ్యోతి బస్ కాలనీ ఐలమ్మ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మ హత్య యత్నం

**నరసరావుపేట, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 22 :**



నరసరావుపేట మండల పరిధిలో గల జొన్నలగడ్డ గ్రామానికి చెందిన చట్టు. బ్రహ్మం అనే వ్యక్తి తన గ్రామం లో తనకు ఉన్న 50 గజాల స్థలం ను గతం లో విధులు నిర్వహించిన గ్రామ పంచాయతీ సెక్రటరీ వేరే వారి పేరు మీద ఎక్కించటం తో మన స్థాపం చెందుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గడ్డి మందు తాగి ఆత్మ హత్య యత్నం చేశాడు.
వెంటనే స్పందించిన అధికారులు, పోలీసులు, బాధితుడిని స్థానిక లింగం గుంట్ల లోని ప్రభుత్వ అసుపత్రికి తరలించారు.

## ఈ బతుకమ్మకు ఒకటే చీర!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సంక్రాంతికి మరొక చీర ఇవ్వనున్న కాంగ్రెస్ ప్రభుత్వం అనుకున్న సమయానికి చీరలు రాకపోవడంతో ఈసారి ఒక చీర, సంక్రాంతికి మరొక చీర ఇవ్వాలని నిర్ణయం. 2-3 రోజుల్లో ప్రారంభం కానున్న చీరల పంపిణీ, కేవలం మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే చీరలు పంచనున్న ప్రభుత్వం.

## మహిళల ఆరోగ్యంతో బలమైన కుటుంబం

**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)**




మహిళల ఆరోగ్యంతోనే కుటుంబం బలంగా ఉంటుందని ఆరోగ్య వైద్య అధికారి సుజాతఅన్నారు. సోమవారం పత్తికొండ పట్టణంలో ఒకటో సచివాలయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వస్థ నారి %-% శక్తివంతమైన కుటుంబం అభియాన్ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు జరుగుతాయని ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, ఎన్ సి డి వ్యాధుల స్క్రీనింగ్, పోషకాహారంపై ఆరోగ్య విద్యా బోధన, రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్పై అవగాహన కలిగి ఉండి మహిళలు తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో .
సూపర్వైజర్స సాయిబాబా వీరన్న ప్రకాష్ గంగ రత్నమ్మ వరలక్ష్మి మరియు మమత ఏఎన్ఎం ఎం ఎల్ హెచ్ పి ఆశలు అంగన్ వాడీ టీచర్స్ పాల్గొనట్లు ఆమె తెలిపారు.

## నిబంధనలు పాటించాలి...సీఐ జయన్న

**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)**




ప్రభుత్వ నిబంధనలు పాటించి దుర్గమ్మ మండపాలను ఏర్పాటు చేసుకోవాలని పత్తికొండ టౌన్ సీఐ జయన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ మండల కేంద్రాలతో పాటు గ్రామాలల్లో దుర్గమ్మ విగ్రహం మండపాలను ఏర్పాటు చేసుకునేందుకు నిర్వాహకులు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలని సూచించారు.

## స్వాస్థనారీ శసక్త పరివార్ అభియాన్ కింద మెగా మెడికల్ క్యాంప్

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



స్వాస్థనారి శసక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని వలంగుంరాలవల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పలుగురాళ్లపల్లె వైద్యాధికారి వి.ఝాన్సీ ఆధ్వర్యంలో,మైదుకూరు డివిజన్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.మల్లేష్ వారి చేత ఎస్.ఎన్.ఎస్.పి.ఏ వైద్య శిబిరం ను బి మఠం మండల పరిషత్ అధ్యక్షులు చిలేకాంపల్లె వీరనారాయణరెడ్డి,మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి,పలుగురాళ్లపల్లె సర్పంచ్ మార్తమ్మ గార్లతో ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ మెగా క్యాంపు నందు స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ వి.సుధ,చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ పవన్,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజేష్,ఈ.ఎన్.టీ సర్జన్ డాక్టర్ ఇలియారాని,దంత వైద్యులు డాక్టర్ కలందర్,కంటి వైద్య సహాయకులు శ్రీకృష్ణదేవరాయలు రోగులకు వైద్య సేవలు అందించారు.అలాగే కార్యక్రమంలో పలుగురాళ్ళపల్లె పీహెచ్సీ ఎంపీహెచ్ఈవో ఎం.వెంకటేశ్వర్లు,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి.నరసింహారెడ్డి,ఫిమేల్ హెల్త్ సూపర్వైజర్ వి.సాలమ్మ, అంగన్వాడి సూపర్వైజర్ బి.ప్రత్యూష,ఫార్మసిస్ట్ శ్రావణ్ కుమార్,ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డి ప్రసాద్,స్టాఫ్ నర్స్ ఖలీల్ అలాగే సిహెచ్వోలు,ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భయం వదిలి పద ముందుకు.!

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జీవితంలో ప్రతి మనిషి తాను చేసే ప్రతి పని విజయవంతంగా పూర్తి కావాలని కోరుకుంటాడు. ఎందుకంటే ఆ స్ఫూర్తే మనసును ఆనంద పరుస్తుంది. సంతోషాన్ని పెంచుతుంది. ఉత్సాహాన్ని నింపుతుంది అందుకే, అపజయం అంటేనే మనసు భయంతో ఆమడ దూరం పరుగులెడుతుంది. దీనినే ఫియర్ ఆఫ్ ఫెయిల్యూర్ లేదా అతిచిఫోబియా అంటారు.
మనిషి మనసు అపజయం అంటే ఎందుకు భయపడుతుంది? ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు, యువతలో ఎక్కువగా ఇలాంటి భయాలు పొడ చూపుతున్నాయి. కుటుంబ, సామాజికపరంగా అపజయమనేది అవమానాలకు, హేళనలకు, తలదించుకునే పరిస్థితులకు కారణమవుతుందనే ఒక బలమైన భయంతో కూడిన భావన. అలాగే విజయ శిఖరాలు ఎక్కే వ్యక్తులు అందుకునే గౌరవ మర్యాదలను ప్రత్యక్షంగా చూడటం, వినటంతో విజయం సాధించకపోతే అవమానం తప్పదనే భావం మనసులో నాటుకుపోతుంది.
భయాలకు మూలాలు: అపజయాల వల్ల కలిగే అవమానాలు, అఘాయిత్యాల దృశ్య ప్రభావాలు కూడా మానసిక సమతుల్యతను దెబ్బతీస్తున్నాయి. దీంతో, విజయమే ఆరాధ్యంగా, అపజయం అనేది అంతిమ సంస్కారంగా భావించే పరిస్థితులు నెలకొంటున్నాయి. విజయం అనేది జీవితంలో మనిషికి మొదటి మెట్టు కాదు. అపజయం అనేది ఆఖరి మెట్టూ కాదు. ఇవన్నీ జీవితంలో అత్యంత సహజమైన విషయాలు. ప్రయత్నం చేయాలి తప్ప ప్రతి ప్రయత్నం గొప్ప విజయంగా మారాలి అనుకోకూడదు. అందరూ పరుగు పెడతారు. ఒకరో ఇద్దరో ముందు ఉంటారు. పరుగు పెట్టటాన్ని ఆస్వాదించాలి. అలాంటి స్వభావాన్ని పిల్లల్లో ప్రోత్సహించాలి. కింద పడ్డ ప్రతిసారి పట్టుదలతో పైకి లేచే ప్రయత్నానికి కావాల్సిన ఆత్మస్థైర్యం కలిగించాలి.
జాగ్రత్తగా అర్థం చేసుకుంటే జీవితంలో, ఫెయిల్యూర్స్ అయినా, సక్సెస్ లైనా మనం తెచ్చిపెట్టుకున్నవే! వాస్తవానికి ఈ రెండూ మనం భవిష్యత్తులో తిరిగి సాధించటానికి పనికి వచ్చే ఫీడ్బ్యాక్ మాత్రమే! విజయం సాధించిన వ్యక్తులు అదే స్థాయిని చివరివరకు కొనసాగిస్తారని చెప్పలేం. అపజయం పొందిన వ్యక్తులు చివరి వరకు అవే అపజయాలు పొందుతారని అనుకోలేం. జీవితమంతా ఎలాంటి అపజయాలు లేకుండా విజయ పరంపరలు సాధించిన వారు ఎందరుంటారు? జీవితం గెలుపు ఓటముల సమాహారం.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 95 ఫిర్యాదులు...

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 22-09-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఫిర్యాదిదారుల నుంచి 95 ఫిర్యాదులను స్వీకరించార
ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు.ఫిర్యాదులలో కొన్ని....లి
.మా అమ్మమ్మ మా అమ్మ నాగమణికి ఇంటిపై సర్వహక్కులతో అనుభవించుకునేలా వ్రాసి ఇచ్చిన ఇల్లును దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని మధుసూదన్ మాపై భౌతికంగా హింసిస్తూ బెదిరిస్తున్నాడని మాకు న్యాయం చేయండని ప్యాపిలి మండలం జలదుర్గం గ్రామానికి చెందిన %ూ%.శివరాజు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
.మా అమ్మమ్మ మా అమ్మ నాగమణికి ఇంటిపై సర్వహక్కులతో అనుభవించుకునేలా వ్రాసి ఇచ్చిన ఇల్లును దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని మధుసూదన్ మాపై భౌతికంగా హింసిస్తూ బెదిరిస్తున్నాడని మాకు న్యాయం చేయండని ప్యాపిలి మండలం జలదుర్గం గ్రామానికి చెందిన %ూ%.శివరాజు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
. నంద్యాల పట్టణంలోని గూడ్స్ షెడ్ ఏరియాలో హుస్సేన్ భాషా కు చెందిన ఇంటిలో 5,00,000/- ఇచ్చి వడ్డీ లేకుండా అద్దె లేకుండా ఉండే విధంగా అగ్రిమెంట్ వ్రాయించుకున్నాము. కానీ నేను ఇచ్చిన ఐదు లక్షలు ఎగ్గొట్టాలని దురుద్దేశంతో హుస్సేన్ భాష అతని సడ్డకుడు అయిన బాబు నన్ను బలవంతంగా ఇంటి నుంచి గెంటేసినారని నా సామాన్లు బయట పారవేసినారని నాకు న్యాయం చేయండని హబీబ్ ఖాన్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.మాకు అంగన్వాడి సెంటర్ నందు టీచర్ గా, హౌసింగ్ ఆఫీస్ నందు వర్కింగ్ ఇన్స్పెక్టర్ గా, డేటా ఎంట్రీ ఆపరేటర్ గా, ఇలా వివిధ రకాలుగా ఉద్యోగం ఇప్పిస్తానని వాహిదా అనే వ్యక్తి మమ్మల్ని మోసం చేసిందని డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని గోస్పాడు మండలం యాలూరు గ్రామానికి చెందిన సమీరా మరికొందరు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు

**లివిచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో సత్వర న్యాయం అందిస్తాం.**

**ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి...**

**పోలీస్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్.**

## నాయి బ్రాహ్మణులను కించపరిచి మాట్లాడిన బాపట్ల ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి

**ఆత్మకూరు ఉదయం నుంచి ప్రతినిధి**




పాములపాడు:- నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజవర్గం, మండల కేంద్రమైన పాములపాడులో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నాయి బ్రాహ్మణులను కించపరిచి మాట్లాడిన బాపట్ల ఎమ్మెల్యే పై కేసు నమోదు చేయాలని నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఎం.వెంకట రమేష్ డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం పాములపాడు మండల అధ్యక్షుడు- ఎం.వెంకట రమేష్ మాట్లాడుతూ మీడియా సమావేశంలో నాయి బ్రాహ్మణులను కించపరుస్తూ మాట్లాడిన బాపట్ల ఎమ్మెల్యే వెగసిన.నరేంద్ర వర్మ రాజు పై కేసు నమోదు చేయాలని ఆయన అన్నారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నాయి బ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించడం జరిగిందని, అది మరిచి నాయి బ్రాహ్మణులు బాధపడే విధంగా, అవమానం కరంగా బాపట్ల ఎమ్మెల్యే మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. నీకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తామని వారు హెచ్చరించారు. నాయి బ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీకి మొదటి నుండి అభివృద్ధి కోసం కృషిచేసిన పట్టుకొమ్మలని అన్నారు. నాయి బ్రాహ్మణులు కులమాతాలు అతీతంగా, రాజకీయాలకతీతంగా మతసామరస్యంతో మానవత్వంతో మనిషి పుట్టుక నుంచి మరణం వరకు ప్రతి ఒక్కరికి ఉపయోగపడే మంచి మనసులమని అన్నారు.

## ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

**:- సిఐటియు మండల కార్యదర్శి యం.రవిచంద్ర**



**పత్తికొండ: నూర్ (ఉదయం న్యూస్)**

పత్తికొండ మండలం పుచ్చకాయల మాడ గ్రామం పి హెచ్ సి నందు గురువారం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు ఉన్న సందర్భంగా పత్తికొండ పుచ్చకాయల మాడ పి హెచ్ సి మెడికల్ అధికారులకు సిఐటియు మండల కార్యదర్శి యం రవిచంద్ర, ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పావని, ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి యం. రవిచంద్ర ఆశ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పావని మాట్లాడుతూ ఈనెల 23న కర్నూలు నందు కేకే భవన్ లో జరిగే ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ప్రభుత్వం ముందు ఉంచిన ఆశల డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా మహాసభల్లో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పిలుపుమేరకు రాబోయే రోజుల్లో ఆశాల డిమాండ్లు తీరేంతవరకు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ పుచ్చకాయల మాడ ఆశా వర్కర్లు స్వాతి, వెంకటేశ్వరమ్మ, అనిత, రాధా, సునీత, హుస్సేన్ బి, గౌరీ, ముని లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# 8 గంటల పని విధానం కొనసాగించాలి

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**

శాసన సభలో ఆమోదించిన 13 గంటల పని విధానం బిల్లును తక్షణమే రద్దు చేయాలని 8 గంటల పని విధానం కొనసాగించాలని సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, సి.ఐ.టి.యు పట్టణ నాయకులు రామాంజనేయులు, సి.పి.ఎం పార్టీ మండల కార్యదర్శి మధు శేఖర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం నాడు బేతంచర్ల పట్టణంలోని పాత బస్టాండ్ నందు రామాంజనేయులు అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 గంటల పని విధానం ఊరికే రాలేదని చికాగో ఉద్యమ కార్మికుల నిరసనలు ధ్వనించకుండా గొంతులు నులిమేస్తున్నారు కానీ మా శ్రామిక వర్గం మౌనం అంతకుమించిన శక్తిగా మారి మిమ్మల్ని ఎదిరించే రోజు తప్పక వస్తుందని తనను ఉరి తీయబోయే ముందు అంటాడని ఆయన చెప్పినట్లే వారి పోరాటం,ప్రాణత్యాగం ప్రపంచానికి 8 గంటల పని విధానం సాధించి పెట్టిందని దాదాపు 139 సంవత్సరాలు అయిందని దీనినే ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే గా జరుపుకుంటున్నామన్నారు.ఆ పోరాట స్ఫూర్తికి కార్మికుల హక్కులకు నేడు దేశంలో రాష్ట్రంలో విఘాతం కలిగే పరిస్థితి తలెత్తిందని 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిందని మేమేం తక్కువ కాదు అన్నట్టుగా రాష్ట్రంలోని టిడిపి బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం 13 గంటల పని విధానం అమలుకు బిల్లు ఆమోదించిందని మహిళలకు వెసులుబాటుగా ఉన్న నిబంధనలను రద్దుచేసి రాత్రి షిఫ్టుల్లో పని చేసేందుకు సమ్మతించిందని వారానికి 70 గంటలు పని చేయాలన్న ఇన్ఫోసిస్ అధినేత నారాయణమూర్తి వంటి కార్పొరేట్ల పలుకులను నిజం చేస్తూ నేడు కార్మిక హక్కులకు మరణ శాసనం రాస్తున్నారన్నారు.ఇవాళ్టి కార్మికుల దుస్థితిని పాలకుల నిరంకుశ పోకడలను గమనిస్తే మళ్లీ మే డే ఆవిర్భావం నాటి పరిస్థితులు పునరావృతం కానున్నాయా అంటే అవుననే సమాధానం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాక్షిగా రుజువైందన్నారు. చట్టంలోని 54వ సెక్షన్ ప్రకారం కార్మికుడు 10 గంటలకు మించి పని చేయరాదని పేర్కొంటూనే




ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ అనుమతితో 13 గంటల వరకు పని చేయించుకునేందుకు అవకాశం కల్పించారన్నారు.ఉదయం 6 గంటలకు ముందు రాత్రి 7 గంటల తరువాత మహిళా కార్మికుల సమ్మతితో పని చేయించుకోవచ్చని సెక్షన్ 66 లోని సబ్ సెక్షన్ 1(బి) లో మార్పులు చేశారన్నారు.ఇన్స్పెక్టర్ అనుమతి అనే చట్టబద్ధతతో కార్మికుల శారీరక మానసిక ఆరోగ్యం ప్రమాదంలోకి నెట్టబడుతుంది అన్నారు.రాత్రి షిఫ్టుల్లో మహిళలతో పని చేయించేందుకు సమ్మతి అనే పదంతో చట్టబద్ధత పొందినప్పటికీ సామాజిక వాస్తవాలు వేరుగా ఉంటాయని పేద,అట్టడుగు వర్గాల మహిళలు అభద్రతా భావంతో విధి లేని పరిస్థితులలో తమ సమ్మతిని తెలపాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అన్నారు.కారల్ మార్క్స్ చెప్పినట్లు పని గంటల కాలపరిమితి పెరిగితే ఆ మేరకు కార్మిక వర్గం తమ సాంఘిక జీవితాన్ని, కుటుంబ జీవితాన్ని కోల్పోతుంది అన్నారు.కార్మికుల జీవితాలను బలి చేసి పెంచుతున్న పనిగంటలు స్వదేశీ,విదేశీ,బడా కార్పొరేట్ల ప్రయోజనాలు నెరవేర్చేందుకేనన్నది జగమెరిగిన సత్యం అన్నారు.ఏది ఏమైనా పని గంటల పెంపు బిల్లును వెంటనే రద్దు చేయాలని లేదంటే రాబోవు కాలంలో లెనిన్ అన్నట్లు తమను తాము విముక్తి చేసుకోవడానికి కార్మికులు ఉద్యోగులు మరో పోరాటానికి సన్నద్ధం అవుతారని శ్రామికులు మహిళలు తమ హక్కుల కోసం గళం ఎత్తుతారని చికాగో వీరులు అందించిన స్ఫూర్తితో పోరాటాలకు కార్మిక వర్గం ఏకం అవుతుందని కార్మిక ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోకుంటే నియంత పాలకులకు పతనం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హుస్సేన్, రాముడు, మద్దయ్య, రాజు, హరి, ఖాజా, స్వామి నాయుడు, పెద్దయ్య, వెంకటేష్, రామ్మోహన్, శీలన్న, వెంకట్ రాముడు, వన్నూరు తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్‌లో ఘనంగా ప్రారంభమైన ఉత్సవా



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు దసరా ఉత్సవాలలో భాగంగా సోమవారం మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం నుండి 102 వెండి కలశములతో పలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య వెండి కలశములను ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో మహిళలు అమ్మవారి శాలకు తీసుకురావడం జరిగింది వెండి కలశాల వెంబడి పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురు ను ఆకట్టుకునే విధంగా నిలిచాయి, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం, యువజన సంఘం, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు

## దూదేకుల వద్ల దస్తగిరికి బాసటగా నిలిచిన దూదేకుల సంఘ నాయకులు...



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

నంద్యాల జిల్లా చాగలమర్రి, మండలం. చాగలమరి మండలం రాంపల్లి గ్రామానికి చెందిన కూలి దూదేకుల వద్ల దస్తగిరి కి చెందిన మట్టి మిద్దె భారీ వర్షాలతో ఆదివారం కూలిపోయింది. నిరాశ్రయులుగా మారిన దస్తగిరి కుటుంబానికి దూదేకుల సంఘం నాయకులు ఆసరాగా నిలిచారు. వీరు 10000 రూపాయలు నగదు తాత్కాలిక నిత్యావసర వస్తువులు 50 కేజీల బియ్యము ఆళ్లగడ్డ, చాగలమర్రి మండలాలకు చెందిన దూదేకుల సంఘం నాయకులు, సభ్యులు దస్తగిరి కుటుంబానికి అందజేశారు. పక్కా గృహము వారికి ప్రభుత్వము శాశ్విత పరిష్కారం సహాయం చేయాలని విన్నవించుకుంటున్నారు. ఈ సందర్భంగా బాధితుడు దస్తగిరి దూదేకుల సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ దూదేకుల సంఘ నాయకులు మరియు చాగలమర్రి మండల నాయకులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**రాయచోటి, సెప్టెంబర్ 22 :(ఉదయం ప్రతినిధి)**

పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో, నాణ్యతతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు.రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడంజరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు.సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని



పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జాయింట్ కలెక్టర్ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జాయింట్ కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులురాయచోటి మండలం పెమ్మాడపల్లి గ్రామం పంచాయతీ పరిధిలోని గరుగుపల్లికు చెందిన ఉండు పల్లపు చిన్నిమ్మి ఇల్లు మంజూరు చేయవలసిందిగా జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. వీరపల్లి మండలం, గుర్రప్ప గారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చమర్తి వాండ్లపల్లి కు చెందిన చమర్తి వెంకటసుబ్బమ్మ నా వయస్సు 72 సంవత్సరాలని నా భర్త తేదీ 25.12.2021 న మరణించడం జరిగిందని నాకు ఎలాంటి జీవనాధారం లేదని నాకు వితంతు లేదా వృద్ధాప్య పెన్షన్ ఇప్పించవలసిందిగా జాయింట్ కలెక్టర్ కు విన్నవించుకున్నారు.చిన్నమండెం మండలం ఎర్ర గట్ల వాండ్లపల్లె పంచాయతీ పరిధిలోని వండాడి కి చెందిన
జి. చంద్రమోహన్ వృద్ధాప్య పెన్షన్ ఇప్పించవలసిందిగా జాయింట్ కలెక్టర్ కు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు అర్జీలు సమర్పించారు. సదరు సమస్యలన్నింటిని నిర్ణీత గడువుగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్,జి ఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

## డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి పరామర్శ



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ నియోజకవర్గం బి.కోడూరు మండలము శిరిగిరిపల్లె గ్రామ వాస్తవ్యులు సిద్ధమూర్తి సిద్దారెడ్డి కుమారుడు సిద్దేశ్వర రెడ్డి స్వర్గస్తులైనారు.ఈ విషాద వార్త తెలుసుకున్న కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వారి వెంట టిడిపి ముఖ్య నేతలు వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# కడపలో టూవీలర్లపై ఎస్పీ ఉక్కుపాదం

**సైలెన్సర్లు స్వాధీనం రోడ్డు రోలర్‌తో ధ్వంసం**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప నగరంలో టూవీలర్లకు మాడిఫై సైలెన్సర్లు బిగించుకుని భారీ శబ్దాలు చేస్తూ తిరుగుతున్న వారిపై జిల్లా ఎస్పీ శ్నచికేత్ విశ్వనాథ్ షెలే? ఉక్కుపాదం మోపారు.ఎస్పీ ఆదేశాల మేరకు కడప టౌన్ డీఎస్పీ ఏ. వేంకటేశ్వరులు ఆధ్వర్యంలో ట్రాఫిక్ సీఐ డి.కె. జావీద్, ఎస్ఐ యు.వై. జయరాములు, ట్రాఫిక్ సిబ్బంది కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాధీనం చేసుకున్న 50 టూవీలర్ల సైలెన్సర్లను రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు.మోటారు వాహనాల చట్టం ప్రకారం కంపెనీ ఇచ్చే సైలెన్సర్లు కాకుండా భారీ శబ్దం చేసే సైలెన్సర్లు వాడితే చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. అధిక శబ్దం వల్ల ప్రజలకు అసౌకర్యం కలగడం, శబ్ద కాలుష్యం ఏర్పడడం, ప్రమాదాల అవకాశాలు పెరగడం వంటి అంశాలను ఎస్పీ ప్రస్తావించారు.

**కఠిన చర్యలు**




మాడిఫై సైలెన్సర్ బిగించిన వాహనదారుడికి 3 నెలల జైలు శిక్ష
రూ.10,000 వరకు జరిమానా3 నెలలపాటు లైసెన్స్ రద్దుమార్పులు చేసిన మెకానిక్‌లపై కూడా క్రిమినల్ కేసులు

**హెచ్చరికలు**

తల్లిదండ్రులు కూడా పిల్లలపై దృష్టి పెట్టాలని ఎస్పీ విజ్ఞప్తి.రూ.30 వేల వరకు ఖర్చు చేసి సైలెన్సర్లు బిగించడంపై తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు.

**వాహన పార్కింగ్‌పై చర్యలు వీల్ లాక్స్ వినియోగం**

నగరంలో రహదారులపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలు పార్క్ చేసి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వీల్ లాక్స్‌తో వాహనాలను బంధించి ఫైన్ వసూలు చేస్తామన్నారు.

**హెల్మెట్ తప్పనిసరి**

టూవీలర్ ప్రమాదాల ఎక్కువ శాతం హెల్మెట్ ధరించని వారివల్లే జరుగుతున్నందున, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని పోలీసులు సూచించారు.

## సిరివెళ్ల పేరూరులో ప్రభుత్వ భూమి ఆక్రమణపై వివాదం

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల మండలంలోని పేరూరు రస్తాల్లో ప్రభుత్వానికి చెందిన రెవిన్యూ భూమిని ఎలాంటి ప్రభుత్వ అధికారి అనుమతి లేకుండానే కొంతమంది ఆక్రమించి పశువుల కొట్టము (షెడ్) నిర్మించుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ భూమిని ఇలా ఆక్రమించడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.ఇకపై మరింత వివాదాస్పదంగా మారిందేమిటంటే, విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ (ఏఈ) గారి అనుమతి లేకుండానే కాకుండా ఆయన సొంతంగా ముందడుగు వేసి అక్కడి షెడ్డుకు ప్రత్యేక కరెంటు కనెక్షన్ ఇచ్చుకోవడం జరిగింద దీంతో భూమి ఆక్రమణ మాత్రమే కాకుండా ప్రభుత్వ వనరులను కూడా వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.ఈ షెడ్డుకు ఇచ్చిన కరెంటు కనెక్షన్ కారణంగా కింద వైర్లు వేలాడుతూ ఉండటం వలన పశువులు, గొర్రెలు, రైతులు ఎప్పటికప్పుడు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే పలువురు రైతులు తమ పశువులు కరెంటు షాక్‌కు గురవుతాయేమోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ ప్రజలు, రైతులు కలిసి రెవిన్యూ డిపార్ట్మెంట్, విద్యుత్ డిపార్ట్మెంట్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వెంటనే పశువుల కొట్టము తొలగించాలని, అనధికారికంగా ఇచ్చిన కరెంటు కనెక్షన్ నిలిపివేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.'ప్రభుత్వ భూమి ఆక్రమణకు తావు ఇవ్వకూడదు. రెవిన్యూ శాఖ, విద్యుత్ శాఖ కలిసి చర్యలు తీసుకుని రైతుల పశువులను రక్షించాలి" అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..

**తిరుపతి జిల్లా ప్రతినిధి ఉదయం న్యూస్**

గత కొద్దిరోజులుగా తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు పై వైసీపీ నేతలు కొందరు రాజకీయ లబ్దికోసం పనికట్టుకొని మరీ సోషల్ మీడియా మాధ్యమాలలో భూ కబ్జాలని వివిధ రకాలుగా అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేస్తున్నారని, వారిని విచారించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారి వెనుక ఎవరు ఉన్నా, నిజానిజాలను తెలుసుకోకుండా మరోసారి జనసేన పార్టీపై, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పై అసత్య ప్రచారాలు చేసేవారిపై మీరు తీసుకునే చర్యల వల్ల, మరొకరు ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడకుండా ఉంటారని.. సోమవారం ఈస్ట్ పోలీస్ స్టేషన్ నందు.. జనసేన నగర అధ్యక్షుడు రాజా రెడ్డి, సుమన్ బాబు, ఆకేపాటి సుభాషిని, తదితరులు సీఐ శ్రీనివాసులు కు కంప్లైంట్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసులు సానుకూలంగా స్పందించి, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని జనసేన నేతలకు హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో రాజారెడ్డి మాట్లాడుతూ..
మా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసుల పై, వారి కుటుంబ సభ్యులపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో సీఐ శ్రీనివాసులు కు జనసేన నేతలలో కలిసి కంప్లైంట్ ఇవ్వడం జరిగిందన్నారు. వైసీపీ నాయకులు చేసిన తప్పులను తప్పిపుచ్చుకోవడానికే మా ఎమ్మెల్యే పై ఇలాంటి అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారన్నారు.



## పోలీస్ స్టేషన్‌లో సౌరశక్తి బ్యాటరీ వ్యవస్థ ప్రారంభం

**దాచేపల్లి, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 22 :**



పల్నాడు జిల్లా దాచేపల్లి పోలీస్‌స్టేషన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన 4-యూనిట్ల సౌరశక్తి ఆధారిత బ్యాటరీ వ్యవస్థ ను గురజాల డిఎస్పి బిఎల్ఎన్ జగదీష్, దాచేపల్లి సిఐ పి భాస్కర్ ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన కంప్యూటర్ రూమ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు పాపారావు, సౌందర్ రాజన్, తిరుపతి రావు తో పాటు దాచేపల్లి పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# 5వేలు ఆర్థిక సహాయం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



వేంపెంట గ్రామ టిడిపి కార్యకర్తలు బోనపల్లె. స్వాములు,మాడుగుల.దాసు ల పార్థివ దేహాలకు, పూల మాలలు వేసి నివాళులు అర్పించి, 5వేలు ఆర్థిక సహాయం అందించిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షులు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బోనపల్లె.స్వాములు, మాడుగుల.దాసు లు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు వారి పార్థివ దేహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆయన కుటుంబానికి 5000/-రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఇలాంటి సమయాల్లోనే ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా వుంటామని వారి కుటుంబానికి అంతర్జాతీయ సమాజం సేవకుడు %డ% సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, సుబ్బరావు, బొమ్మ రాజేష్, బోనపల్లె వినయ్, డీలర్ మధు, దార జీవన్న, దార ప్రసన్న, వేమా రెడ్డి, బోనపల్లె సురేష్, చిన్నస్వామి ఆచారి, ముద్దపాటి ప్రసాద్, బోనాల భాస్కర్, మొగిలి శ్రీను,దార కిరణ్, చంద్ర, రామచంద్రుడు, పెద్ద రాజయ్య, స్వాములు, నెత్తికొప్పుల.జయన్న, జంబి.శ్రీను, సుంకేసుల వెంకటరమణ,ఏడిండ్ల ప్రవీణ్,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కవితకు కేసీఆర్ ఆహ్వానం..?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా కల్వకుంట్ల కవిత వ్యవహారం హాట్ టాపిక్ అయింది. భారత రాష్ట్ర సమితి అధికారం కోల్పోయిన తర్వాత, చోటు చేసుకున్న పరిణామాలు ఆ పార్టీ అధినేత కేసిఆర్ ను మరింత ఇబ్బంది పెడుతున్నాయి. అధికారంలో ఉన్న సమయంలో విపక్షాలను నానా ఇబ్బందులు పెట్టిన బిఆర్ఎస్, ఇప్పుడు కుటుంబ సమస్యలతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. కవితను శాంతింప చేయాలని కేసిఆర్ ఎన్నిసార్లు ప్రయత్నాలు చేసినా సరే లాభం లేకుండా పోయింది.నేరుగా మాజీ మంత్రి హరీష్ రావు ను లక్ష్యంగా చేసుకుని కవిత విమర్శలు చేశారు. దీనితో కవితను కేసీఆర్ సస్పెండ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ఇప్పుడు కవిత జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందంటూ కూడా ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి అప్రమత్తమైంది. కవిత పోటీ చేస్తే ఖచ్చితంగా తమ పార్టీ ఓట్లు చీలుతాయి అనే భావనలో ఆ పార్టీ అధిష్టానం ఉంది. తెలంగాణ జాగృతి నుంచి కవిత మాజీ ఎమ్మెల్సీ అలీ ఖాన్ ను పోటీలో నిలబెట్టే అవకాశం ఉందంటూ వార్తలు వస్తున్నాయి.

దీనితో మాజీ సీఎం కేసీఆర్ కవితను ఎర్రవల్లి ఫామ్ హౌస్ కు పిలిచినట్లు సమాచారం. ఆమెతో చర్చలు జరపాలని పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. కవితను పోటీ నుంచి తప్పిస్తే తమకు ఎటువంటి ఇబ్బంది ఉండదు అనే భావనలో కూడా బీఆర్ఎస్ నాయకత్వం ఉంది. ఒకవేళ కవిత పోటీ చేస్తే పార్టీ ఓట్లు చీలడమే కాకుండా అది అధికార పార్టీకి లాభం చేసే అవకాశం ఉండవచ్చు అంటూ రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కవితకు పడటం సంగతి పక్కనపెడితే, బీఆర్ఎస్ ఓట్లు మాత్రం కవితకు కొంత పడే అవకాశాలు జూబ్లీహిల్స్ లో ఉన్నాయి.

రెండు మూడు రోజుల్లో కవితతో కేసీఆర్ చర్చలు జరిపి, ఆమెను శాంతింప చేస్తారంటూ కూడా ప్రచారం జరుగుతోంది. కవితతో కేటీఆర్ మాట్లాడే ప్రయత్నం చేసిన లాభం లేకుండా పోయిందని, అందుకే కేసిఆర్ నేరుగా రంగంలోకి దిగారు అంటున్నాయి ఆ పార్టీ వర్గాలు. ఇక బీహార్ అసెంబ్లీ ఎన్నికల తో పాటుగా ఉప ఎన్నికలు జరిగే అవకాశం కనబడుతోంది. నవంబర్ లేదా డిసెంబర్ లో ఎన్నికలను నిర్వహించనుంది కేంద్ర ఎన్నికల సంఘం.

# మరో వివాదంలో కేటీఆర్.!

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ల్యాండ్ క్రూజర్ వాహనాల స్మగ్లర్ బసరత్ ఖాన్ తో కేటీఆర్ కు లింకులుబసరత్ ఖాన్ స్మగ్లింగ్ చేసిన ల్యాండ్ క్రూజర్ వాహనం వాడుతున్న కేటీఆర్.
మొత్తం 8 వాహనాలను స్మగ్లింగ్ చేసినట్లు డీఆర్ఐ అధికారుల విచారణలో ఒప్పుకున్న బసరత్ ఖాన్, తాను స్మగ్లింగ్ చేసిన 8 ల్యాండ్ క్రూజర్ల వాహనాల నెంబర్లను అధికారుల ముందు వాంగ్మూలమిచ్చిన బసరత్ ఖాన్,ఆ వాహనాల్లో కేటీఆర్ వాడుతున్న వెహికల్ టీఎస్09డి 6666 కూడా ఉన్నట్లు అంగీకరించిన బసరత్ ఖాన్.కేటీఆర్ వాడే వాహనం ఎట్ హెూం హాస్పిటాలిటీ సర్వీస్ పేరుతో రిజిస్టర్ అయినట్లుగా గుర్తించిన డీఆర్ఐ అధికారులు.ఎట్ హెూం కంపెనీపై విచారణ అధికారుల నజర్ఎట్ హెూం కు, కేటీఆర్ కుటుంబానికి మధ్య ఉన్న లింక్ పై లోతుగా ఆరా తీస్తున్న అధికారులు.

# క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ విధానం ద్వారా సమస్యలను తెలుసుకుంటున్నాం

**విజయవాడ :- (ఉదయం న్యూస్)**

**యుద్ధ ప్రాతిపదికన సమస్యలను పరిష్కరిస్తున్నాం**

**ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికార యంత్రాంగం విధులు నిర్వర్తిస్తోంది జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ఇంద్రకీలాద్రి పై భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం కోసం ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్ బ్యాక్ విధానం ద్వారా వచ్చే భక్తుల అభిప్రాయాలను... సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో తొలిరోజు అయిన సోమవారం ఆయన వినాయకుని గుడి ప్రారంభం నుంచి చిన్న రాజగోపురం వరకు కాలినడకన సామాన్య భక్తుల క్యూలైన్ ద్వారా నడిచి వచ్చి భక్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పసి పిల్లలకు పాల లభ్యత, మంచినీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు వంటి అంశాలను పరిశీలించారు. 15 నిమిషాలలో తాను నడక దారిన చిన రాజగోపురం చేరుకున్నానన్నారు. సాధారణ భక్తుల సంతృప్తికర దర్శనం కోసం జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు బాగున్నాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఉదయం ఏడున్నర గంటలకు ప్రారంభమైన దర్శనం మధ్యాహ్నానికి 20,000 మంది పైగా దర్శనం చేసుకున్నారని తెలిపారు. భక్తులు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు పడకుండా చాలా ఆహ్లాదకర వాతావరణంలో, ఆధ్యాత్మిక వాతావరణంలో దర్శనం చేసుకుంటున్నారన్నారు. అదే సమయంలో విఐపి దర్శనాల కోసం ప్రత్యేకంగా కేటాయించిన సమయంలో మాత్రమే ప్రముఖులు కూడా వస్తూ సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇదే రీతిన సామాన్య భక్తుల సంతృప్తికర దర్శనమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం సేవలందించాలని ఆదేశించారు.

# భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి.





**బద్వేలు ఉదయం ప్రతినిధి**

ప్రొద్దుటూరు మండలంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన రైతు సంఘం సిపిఎం నాయకులులి గత నాలుగు రోజులుగా ప్రొద్దుటూరు రాజుపాలెం మండలాలలో భారీ వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహార ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. దస్తగిరి రెడ్డి ప్రొద్దుటూరు సిపిఎం పార్టీ నియోజకవర్గ కార్యదర్శి సత్యనారాయణ చారి తెలిపారు. ఆదివారం నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ కడప జిల్లాలో గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవుతున్నాయని ముఖ్యంగా ప్రొద్దుటూరు రూరల్ ప్రాంతంలో పర్లపాడు రాజుపాలెం తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలతో వరి పత్తి కంది ఇతర పంటలు నీట మునిగాయని రైతుల తీవ్రంగా నష్టపోయారని వారు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో భూములు కోతకు గురయ్యాయని తెలిపారు. నష్టపోయిన రైతులకు రబీ సీజన్లో విత్తనాలు ఎరువులు మందులు 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. భారీ వర్షాలతో వరి పత్తి ఉల్లి కంది పంటలకు అపారమైన నష్టం వాటిలిందని గ్రామ రైతు సేవా కేంద్రాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతి రైతుకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రైతులు భారీ వర్షాలతో పంటలు కోల్పోయి ఇబ్బందులు గురవుతా ఉంటే మరో పక్క ప్రొద్దుటూరులో ఎరువులు మందులు , నాసిరకం విత్తనాల అంగళ్లు అధిక ధరలతో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని వారు తెలిపారు. అధిక ధరలకు అమ్ముతున్న కూడా వ్యవసాయ శాఖ అధికారులు మౌనంగా ఉన్నారని వారు ధ్వజమెత్తారు. కాలువలు వంకలు ఆక్రమణకు కొన్ని ప్రాంతాల్లో గురి అయ్యాయని భారీ వర్షాలు కారణంగా లోతట్టు ప్రాంతాల్లో జలమయం అవుతున్నాయని వారు తెలిపారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ పర్యటన కార్యక్రమంలో డివైఎఫ్ఐ యువజన సంఘం పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ బాధిత రైతులు రామాంజనేయులు రెడ్డి మోహన్ తదితరులు పాల్గొన్నారు

# ఎర్ర మఠం ప్రాథమిక వైద్యశాలలో ఖాళీలనుభర్తీచేసి, సిబ్బందిని నియమించాలి : సిపిఎం.

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



కొత్తపల్లి: ఎర్రమటం ప్రాథమిక వైద్యశాలలో సిబ్బంది కొరత వల్ల 24 గంటల వైద్య సేవలు సక్రమంగా అందక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం ఈ వైద్యశాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ స్వాములు మండల నాయకులు దినేష్ డిమాండ్ చేశారు సోమవారం నాడు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తపల్లి తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిప్యూటీ తహసిల్దార్ అరుణ కు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రమటం పి హెచ్ సి పరిధిలో ఎనిమిది గ్రామాలు ఐదు చెంచుగూడెలలో దాదాపు పదివేల జనాభా కు వైద్య సేవలు అందుతున్నాయి జనాల గూడెం సిద్దేశ్వరం బలపాలతిప్ప లాంటి మారుమూల గ్రామాల నుండే గాక గిరిజన గూడెం ల నుండి వైద్యం కొరకు ప్రతిరోజు గిరిజనులు ఆసుపత్రికి వస్తుంటారు కానీ ఈ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత వల్ల ప్రజలకు సరైన వైద్యం అందడం లేదు అని ఆరోపించారు వైద్యశాలలోముగ్గురు స్టాఫ్ నర్స్ లు ఉండాల్సిన దగ్గర ఒకరు శిక్షణకు వెళ్లడంతో ఇద్దరు మాత్రమే పని చేస్తున్నారు ఎంఎన్ఓ, ఎస్ ఎ డబ్ల్యూ, లను డిప్యూటేషన్ పై పంపించారు వారి స్థానంలో ఎవరిని నియమించలేదు వైద్య సిబ్బంది కొరత వల్ల ఎర్రమట్టం వైద్యశాలలో ప్రజలకు వైద్య సేవలు అందడం లేదని ఆరోపించారు ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల తర్వాత ఆసుపత్రిలో సిబ్బంది ఉండడం లేదు కొన్ని సందర్భాలలో ఆసుపత్రికి తాళం వేసుకొని వెళు _న్నారు ఆస్పత్రికి వచ్చినటు వంటి రోగులు ఆయా గ్రామాల నుండి ఆసుపత్రికి వచ్చి వెనుతిరిగి వెళ్తున్నారు రోగుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు జిల్లా వైద్యాధికారులు వెంటనే స్పందించి ఎర్రమట్టం వైద్యశాలలో ఖాళీ లను భర్తీ చేసి సిబ్బందిని నియమించాలి రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం దాసు సత్యరాజు జి దాసు తదితరులు పాల్గొన్నారు

# నడికుడి రైల్వే స్టేషన్ లోని సమస్యలను పరిష్కరిస్తాను

**సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ కొంకా. రాధా వెల్లడి**

**దాచేపల్లి, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 22 :**




దక్షిణ మధ్య రైల్వే బోర్డు ( జెడ్ ఆర్ యు సీసీ) సభ్యురాలు కొంకా. రాధ తమ పార్లమెంట్ పరిధిలోని నడికూడి రైల్వే స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్శనలో స్టేషన్లో ఉన్న సౌకర్యాలు, కావలసిన సదుపాయాల గురించి స్టేషన్ మాస్టర్ ను, అదేవిధంగా రైల్వే పోలీసు విభాగంలో సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్నటువంటి రమేష్ తో చర్చించారు. స్టేషన్లో ఉన్న కొన్ని అసౌకర్యాల గురించి కూడా ఆమెకు వివరించారు. అనంతరం స్టేషన్ కాంటీన్లో అమ్మే బిస్కెట్ ప్యాకెట్లు, కూల్ డ్రింకులు, వాటర్ బాటిల్స్ ఎం. ఆర్. పి ధరలకు విక్రయిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అలాగే స్టేషన్లో ఉన్న వెయిటింగ్ హాల్, వాష్ రూమ్స్ను పరిశీలించగా, వెయిటింగ్ రూమ్ లో వాటర్ లీకేజీ అవ్వడం గమనించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను సత్వరం పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా నడికూడి స్టేషన్లో ఉన్న సమస్యలను నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు కి, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కి తెలియజేసి, అదేవిధంగా సంబంధిత రైల్వే ఉన్నతాధికారులతో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధ విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు 20వ వార్డు ఇంచార్జి గోళ్ళ కిరణ్, 6వ వార్డు ఇంచార్జి బిజిలి వెంకట్రావు, ఆర్య వైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చీదెళ్ల రామకృష్ణ, కొలిశెట్టి నారాయణ, టిడిపి పిడుగురాళ్ల మండల గ్రామీణ అధ్యక్షురాలు ఈదర అనురాధ, పిడుగురాళ్ల పట్టణ ఉపాధ్యక్షురాలు కోమటినేని లక్ష్మి, పార్టీ నాయకురాలు తాళ్ల నిర్మల, షేక్ కరీముల్లా పాల్గొన్నారు.

# దసరా పండుగ సందర్భంగా సింగరేణి కార్మికులకు వరుసగా రెండో ఏడాది

**ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అందించారు.**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



గడిచిన ఏడాది కాలంలో సింగరేణి సంస్థ ఉత్పత్తి గడించిన లాభాలు, సాధించిన విజయాల ఆధారంగా కార్మికులకు 34 శాతం మేరకు బోనస్ ప్రకటించారు.

సింగరేణి కార్మికులకు బోనస్ అందించాలన్న అంశంపై ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు ఇతర మంత్రులు, సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ. సింగరేణి లాభాల్లో 34 శాతం మేరకు 819 కోట్ల రూపాయలను బోనస్ను ప్రకటించారు. తాజాగా ప్రకటించిన బోనస్ వల్ల ప్రతి కార్మికుడికి 1,95,610 రూపాయల చొప్పున ప్రయోజనం చేకూరనుంది. గతేడాది తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రూ. 5 వేల చొప్పున బోనస్ అందజేయగా, ఈసారి రూ. 5,500 చొప్పున బోనస్ చెల్లించాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను పన్నులు పోగా సింగరేణి 6,394 కోట్ల మేరకు లాభాలను గడించగా, అందులో సింగరేణి సంస్థ విస్తరణకు 4,034 కోట్లు కేటాయించారు. మిగిలిన 2360 కోట్లను వివిధ రూపాల్లో కార్మికుల సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించడంతో పాటు, అందులో 34 శాతం మేరకు బోనస్ ప్రకటించారు. మొత్తంగా దాదాపు 71 వేల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది.

దసరా పండుగను పురస్కరించుకుని ఈ బోనస్ ప్రకటించగా దీపావళి పండుగ సందర్భంలో బోనస్కు సంబంధించి మరో ప్రకటన చేస్తామని తెలియజేశారు. సింగరేణి అభివృద్ధిలో సహకరించిన కార్మిక సంఘాలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ సాధన ప్రక్రియలో సింగరేణి కార్మికుల త్యాగం, శ్రమ, చరిత్ర ఎప్పటికీ మరువలేమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న దశలో బొగ్గు ఉత్పత్తిని స్తంభింపజేసి ఆనాటి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణ సాధన ప్రక్రియలో సింగరేణి కార్మికులు ప్రత్యేకమైన పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణలో వారి భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎప్పుడూ గుర్తిస్తూనే ఉంటుందని చెప్పారు.

బొగ్గు గనుల ద్వారా సింగరేణి మొత్తం జాతికే వెలుగులు అందిస్తోందని, దేశంలో పరిశ్రమలు లాభసాటిలో నడుస్తున్నాయంటే కార్మికుల శ్రమ ఎంతో ఉందన్నారు. అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు లాభాల్లో వాటాలను పంచాలని నిర్ణయించామని అన్నారు.

శ్రమ శక్తిని నమ్ముకున్న కార్మికులకు లాభాల్లో వాటాలను పంచడంతో పాటు సంస్థ భవిష్యత్తు ప్రణాళికలు, విస్తరణ కార్యక్రమాలు, కార్పొరేట్ రంగంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కార్మికుల సంక్షేమం, అభివృద్ధి సాధించే దిశగా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.

సింగరేణి సంస్థ కార్పొరేట్ రంగంతో పోటీ పడి తలెత్తుకునేలా భవిష్యత్తు పెట్టుబడులు, ప్రణాళికలతో ముందుకు వెళ్లే విషయంలో కార్మిక సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఇతర మంత్రులకు ముఖ్యమంత్రి సూచించారు.

గత ప్రభుత్వ హయాంలో టెండర్లలో పాల్గొనకపోవడం వల్ల కోల్పోయిన రెండు గనులను తిరిగి సింగరేణి ఆధ్వర్యంలోకి తీసుకొచ్చే విషయంలో అన్ని మార్గాలను అన్వేషిస్తామని స్పష్టం చేశారు.

ప్రస్తుత పోటీ ప్రపంచంతో సింగరేణి కూడా పోటీ పడుతుందని, ఆయాచిత లబ్ది కోసం ప్రయత్నించడం లేదని ముఖ్యమంత్రి చెప్పారు. సింగరేణి మనుగడ, లాభాల ఆర్జన, ప్రపంచంతో పోటీ పడటం వంటి కీలక అంశాలపై కార్మికులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమాలోచనలు చేసి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు పోతామని చెప్పారు.

జీఎస్టీ సంస్కరణల నేపథ్యంలో రాష్ట్రం దాదాపు 7 వేల కోట్ల మేరకు ఆదాయం కోల్పోతోంది. ఆ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. జీఎస్టీ సవరణలతో ఏర్పడిన వ్యత్యాసాన్ని పూరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ విషయంలో ఉప ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తారని చెప్పారు. మీడియా సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాలరావు, ఎంపీలు పోరిక బలరాం నాయక్, రామసహాయం రఘురామిరెడ్డి సింగరేణి ప్రాంత ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సింగరేణి కాలరీస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ గారితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# బ్రహ్మంగారిమఠంలో అంగరంగ వైభవంగా మొదలైన దసరా మహోత్సవాలు

**108 కలశాలతో తరలి వెళ్తున్న మహిళలు**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోనీ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంతోపాటు ఈశ్వరి మహాదేవి మఠంలో, స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో శరన్నవరాత్రి దసరా మహోత్సవాలు సోమవారం ఉదయం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం బ్రహ్మంగారి జీవ సమాధికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు అలాగే ఈశ్వరి దేవి మఠంలో కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు అలాగే స్థానిక ఆర్యవైశ్యులు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ని ప్రత్యేకంగా అలంకరించి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు అభిషేకాలు మొదలైనవి నిర్వహించారు. ఆర్యవైశ్య కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాల అధ్యక్షులు అయ్యప్ప సురేష్ బాబు ఆధ్వర్యంలో 108 కలిశాలను బ్రహ్మంగారిమఠం ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా భాజా భజంత్రీలు మధ్య బాణా సంచ పేల్చుతూ పురవీధుల గుండా అమ్మవారి శాల చేరుకున్నారు అనంతరం 108 కళాశాల నుండి తెచ్చిన మంచిని శుద్ధి చేసిన నీటితో అమ్మవారికి అభిషేకాలను నిర్వహించారు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు బ్రహ్మంగారిమఠంతోపాటు ప్రధాన వీధులైన కందిమల్లాయపల్లె కొత్తూరు వీరనారాయణపురం ప్రభువు నగర్ వీరభద్రపురం కొత్త బస్వాపురం కొత్త ఓబుల రాజు పల్లె తదితర గ్రామాల నుండి కాకుండా మండలంలోని సోమిరెడ్డి పల్లె మద్దిరెడ్డి పల్లె మల్లేపల్లి చెంచయ్య గారి పల్లె నరసన్న పల్లె గంగిరెడ్డి పల్లె మొదలైన గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు అమ్మవారి శాలలో అమ్మవారి దర్శనం కోసం విచ్చేసిన భక్తాదుల కోసం ఉదయం అల్పాహారం మధ్యాహ్నం రాత్రికి అల్పాహారం భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఆర్యవైశ్యులకు ప్రత్యేకమైన పండుగ కాబట్టి బ్రహ్మంగారిమఠంలో ఉన్న ఆర్యవైశ్యులందరూ తమ తమ వ్యాపారాలను పక్కనపెట్టి మహిళలు పురుషులు, పిల్లలు, పెద్దలు అందరూ ఇంటిల్లిపాదిగా తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాల అధ్యక్షులు అయ్యప్ప సురేష్ బాబు కార్యదర్శి సుంకు సురేష్ బాబు కోశాధికారి వెంకటేశ్వర్లు పత్తి సురేష్ బాబు వెంకటసుబ్బయ్య మాజీ అధ్యక్షులు కృష్ణమూర్తి గురయ్యా బాల అమరావతి బ్రహ్మం గురుబ్రహ్మం ముచ్చర్ల శేషయ్య చిన్న సిద్దయ్య పెద్ద సిద్దయ్య సేటు వెంకటసుబ్బయ్య నాగేశ్వరరావు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దసరా మహోత్సవాల సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలను విద్యుత్ కాంతులతో అంగరంగ వైభవంగా అలంకరించారు. అలాగే బ్రహ్మంగారిమఠంలో గాలిగోపురం తో పాటు మఠ ప్రాంగణాలను విద్యుత్ కాంతలతో అలంకరించారు అదేవిధంగా ఈశ్వరి దేవి మఠాన్ని కూడా రంగురంగుల విద్యుత్ కాంతులతో అలంకరించారు అదేవిధంగా అన్నిచోట్ల వివిధ రకాలైన పూలతో చూడముచ్చటగా ఆలయ ప్రాంగణాలను చూపరు లను ఆకట్టుకునే విధంగా అద్భుతంగా ఏర్పాటు చేశారు.

# విశ్వబ్రాహ్మణుల సమస్యలు ముఖ్య మంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా

**విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ...**

**ప్రకాశం:-ఉదయం ప్రతినిధి**



కొనకనమిట్ల మండలం పెదారికట్ల రాజేంద్ర గిరివద్ద ఉన్నశ్రీ శ్రీ నారాయణా ప్రత్యంగిరా పీఠం ట్రస్ట్ చైర్మన్. అగోరి మాతాజీ ఆధ్వర్యంలో జరిగిన ఎండు మిరపకాయల హోమం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేశ్వరి పీఠాధిపతి శ్రీ శ్రీ యోగి అందుకే శ్వర నంద స్వామీజీ రాష్ట్ర సాధు సంరక్షణ జాతీయ అధ్యక్షులు స్వామి విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ.. కార్పొరేషన్ డైరెక్టర్లు. ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి. హోమ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. శాంకరి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అతిథులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి ఉపన్యాసిస్తూ హిందూ సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అలాగే ఈ ప్రభుత్వం మీద కూడా ఉందని గంటా పదంగా చెప్పారు.. ఈ పెదారికట్లలో ఉన్న నారాయణ ప్రత్యంగి అమ్మవారి పీఠం. ప్రపంచ స్థాయిలో అనే పేరుగాంచే విధంగా. నిర్మాణం జరుగుతుందని. అందుకు మా వంతు పూర్తి సహకారం ఉంటుందన్నారు. అనంతరం ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు చెన్నపల్లి శ్రీనివాసాచారి అధ్యక్షతన జరిగిన. సభలో విశ్వబ్రాహ్మణ ప్రముఖులకు అభినందన ఆత్మీయ సత్కార సభలో . కృష్ణవేణి మాతాజీ గారి మంగళ ఆశీస్సులతో. కార్యక్రమం ప్రారంభించగా. ముఖ్యఅతిథిగా విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ పాల్గొని మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణులు ఐక్యతగా. ఉండి ప్రభుత్వము నుండి వస్తున్న సంక్షేమ ఫలాలను గ్రామస్థాయిలో ఉన్న విశ్వబ్రాహ్మణ సంఘీలకు అందించడం కోసం కార్పొరేషన్ పనిచేస్తుందని ఈ కు టమి ప్రభుత్వం బీసీలకి అండగా ఉంటుందని.. అన్నారు ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం వారు. చేస్తున్న సేవా కార్యక్రమాలు రాష్ట్రమంతా ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని. సంఘ సేవలను కొనియాడారు.. కార్పొరేషన్ డైరెక్టర్ కోడూరు శేష బ్రహ్మాచారి. చిలకపాటి మధుబాబు. మేడె పల్లి నాగు. మోతడక వీరాచారి. టెలికాం డెవలప్మెంట్ డైరెక్టర్ ఉండవల్లి కృష్ణారావు. కేంద్ర హిందీ ప్రచారమండలి సలహా సభ్యులు శ్రీమతి కనపర్తి రమ్యకృష్ణ. ప్రముఖ జర్నలిస్ట్ లు, జూపూడి గురుకాతా చారి. మేడవరపు రంగనాయకులు, కాకుమాను వెంకట వేణు, లక్ష్మినారాయణ,పొన్నెకంటి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. తదుపరి జిల్లా సంఘం ఆధ్వర్యంలో హాజరైన చైర్మన్ కమ్మరి పార్వతమ్మను నారాయణి ప్రత్యంగి శంకరి పీఠం కృష్ణవేణి మాతాజీని డైరెక్టర్ లను. ఘనంగా వేద ఆశీర్వచనం తో శాలువాతో సత్కరించడమైనది. వీరితోపాటు వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన 50. మంది విశ్వబ్రాహ్మణ ప్రముఖులను కమిటీ వారిచే సత్కరించడమైనది. సభ ఆహ్వానితులుగా ప్రధాన కార్యదర్శి సీతారామాంజనేయులు ఆహ్వానించగా. సభాధ్యక్షులుగా చెన్ను పల్లి శ్రీనివాసా చారి వ్యవహరించారు. కార్యనిర్వాహకులుగా రాచర్ల శేఖర్. దొడ్డోజు విశ్వనాథ చారి. పులుకూరి నాగేశ్వరరావు. నిమ్మకూరు మాల్యాద్రి గుత్తికొండ కళ్యాణ్. సిద్ధాంతి శ్రీనివాసరావు.. మహిళా కమిటీ నాయకురాలు. విజయలక్ష్మి. సామంతపూడి విజయలక్ష్మి సుజాత. పర్యవేక్షించారు తదుపరి 1500 మందికి భోజన వసతులు ఏర్పాటు చేసినారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు వివిధ మండలాల సంఘ నాయకులు హాజరైనారు.

# ప్రజా సమస్యలను సంతృప్త స్థాయిలో పరిష్కరించండి

**కార్యాలయపు ఫైళ్ళన్నీ ఈ ఆఫీస్ ద్వారానే సమర్పించాలి**

**పిజిఆర్ఎస్ కు 220 దరఖాస్తులు**

**నిర్ణీత కాలపరిమితిలోగా అర్జీలను పరిష్కరించండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో నిశితంగా పరిశీలించి సంతృప్త స్థాయిలో వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించి అనంతరం అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఙఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా సంతృప్త స్థాయిలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదులు పరిష్కరించడంలో పనితీరును మెరుగుపరుచుకుని జవాబుదారీతనంతో మెరుగైన సేవలను అందించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారులకు సరైన రీతిలో ఎండార్స్మెంట్ ఇవ్వకపోవడం వల్లే అసంతృప్తి స్థాయి పెరిగి జిల్లా ర్యాంకింగ్ లో వెనుకబడి పోతున్నామని కలెక్టర్ గుర్తుచేస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఙప్రజా సమస్యల ఆడిట్ నిర్వహణ ప్రగతి కూడా సంతృప్తికరంగా లేదని రెవెన్యూ డివిజనల్ అధికారులు, జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న రీఓపెన్ దరఖాస్తులన్నీ ఈ వారం క్లియర్ చేయాలని సూచించారు. రెవిన్యూ దరఖాస్తులపై ఆర్డీఓలు, తాసిల్దార్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయపు ఫైళ్ళన్నీ సంబంధిత అధికారుల ఈ సైన్ తో ఈ ఆఫీస్ ద్వారానే సమర్పించాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా ర్యాంకింగ్ కూడా ఈ ఆఫీస్ ఫైళ్ళు, సంతృప్త స్థాయిలో ఫిర్యాదుల పరిష్కారంపై ఆధారపడి ఉంటుందని కలెక్టర్ సూచించారు.

పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.ఙ కోవెలకుంట్ల మండల కేంద్రానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి కుందూ నది వెళ్లే ప్రాంతంలో ఉండే మా పొలాలు సోమశిల ప్రాజెక్టు నీళ్ల రావడంవల్ల ఖరీఫ్ పంట వేసుకోవడానికి వీలు లేకుండా పోయిందని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.ఙ )రుద్రవరం మండలం, పెద్దకంబలూరు గ్రామానికి చెందిన ఎన్. శ్రీనివాసులు తనకు సర్వేనెంబర్ 858.లో 6.8 ఎకరాల భూమి ఆన్లైన్ చేయించాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.ఙ బేతంచెర్ల మండల కేంద్రానికి చెందిన వి. సరస్వతి తనకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ మంజూరు చేయించాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. పగిడ్యాల మండలం, రాములపాడు గ్రామానికి చెందిన కే.సుంకమ్మ సర్వేనెంబర్ 276/1 లో 1.66 ఎకరాల నా భూమిని ఇతరులు ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి ఆక్రమించారని ఈ భూమిపై విచారణ చేసి నాకు న్యాయం చేయాలని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.ఇంకా ఈ కార్యక్రమంలో 220 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.



కర్నూలు జిల్లా , హొలగుంద మండలం దేవరగట్టు బన్ని ఉత్సవాల ఏర్పాట్ల పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి , ఎస్పీ విక్రాంత్ పాటిల్. సమావేశంలో పాల్గొన్న సంబంధిత అధికారులు.

# మార్కాపురం లో బీఈడీ సీట్ల కుంభకోణం.

బీఈడీ సీట్ కోసం పరీక్ష రాసి.. క్వాలిఫై అయ్యి ఫలానా కాలేజ్ లో సీట్ వచ్చింది అని ప్రభుత్వం నుండి సమాచారం వచ్చిన మార్కాపురం లోని కాలేజ్ లు ఆ సీట్లను అమ్ముకునే ప్రయత్నం లో .. అలాట్మేంట్ లెటర్ తో వెళ్ళిన స్టూడెంట్స్ కు ఇక్కడ సీట్లు లెవ్వని చెబుతున్న వైనం. ప్రభుత్వ అలాట్మేంట్ లెటర్ తో వెళ్ళిన స్టూడెంట్స్ కు సంబంధిత కాలేజ్ లు 100% సీట్ ఇవ్వాలి.. కానీ ఈ కాలేజ్ లు ప్రభుత్వ నిర్ణయాన్ని బేఖాతరు చేస్తూ ఒరిస్సా, తోపాటు ఇతర రాష్టాల స్టూడెంట్స్ కు లక్షలు లక్షలు తీసుకుని సీట్లు అమ్ముకుంటున్నట్లు సమాచారం. అదికారులు స్పదించి సంభదిత విద్యార్థులకు న్యాయం చెయ్యాలి..

# ప్రాజెక్టుల కోసం అవసరమైన భూసేకరణ ప్రతిపాదనలు సమర్పించండి

**జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి**

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**




జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశ్రామిక ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహాలు, రోడ్లు%-%భవనాల నిర్మాణం వంటి పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియకు సంబంధించి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో అర్జీల స్వీకరణ అనంతరం నిర్వహించిన సమన్వయ సమావేశం నిర్వహించారు.ఙఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ భూసేకరణకు సంబంధించి ప్రతి ప్రాజెక్టుకు ఎంత భూమి అవసరమవుతుందో సంబంధిత శాఖలు స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలన్నారు. ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూముల వివరాలను సిద్ధం చేయడంలో ఆలస్యం జరిగితే సంబంధిత శాఖలపై బాధ్యత ఉంటుందన్నరు. భూసేకరణకు సంబంధించి పబ్లిక్ హెల్త్ శాఖకు ఆళ్లగడ్డ, నందికొట్కూర్లలో ఎస్టిపిసి ప్రాజెక్టు యుఐడిఎఫ్ స్కీం కింద రెండెకరాలు, గృహ నిర్మాణాలకు పట్టణ ప్రాంతాలలో వంద ఎకరాలు, బనగానపల్లెలో ఎంజెపి స్కూల్, ఆళ్లగడ్డ పట్టణంలో బాలుర వసతి గృహానికి 50 సెంట్లు, బాలికల వసతి గృహానికి 50 సెంట్లు, నంద్యాల పట్టణంలోని బీసీ భవన్కు 50 సెంట్లు, డోన్, బనగానపల్లె, కోవెలకుంట్ల, శ్రీశైలంలోని ఆరు సంక్షేమ వసతి గృహాలకు ఒక్కొక్కటికి 50 సెంట్లు చొప్పున, ఖజానా శాఖకు ఆర్థిక సమీకృత భవనానికి 50 సెంట్లు, అవుట్డోర్ స్టేడియానికి 15 ఎకరాలు, నియోజకవర్గాలలో పశువుల వసతి గృహాలకు అవసరమైన భూములు, ఆళ్లగడ్డలో వంద పడకల ఆసుపత్రికి రెండు ఎకరాలు, డోన్లో వంద పడకల ఆసుపత్రికి మరో రెండు ఎకరాలు, పిన్నాపురం, యు.బల్లవరం, బిల్లేలాపురం, కానాల స్కూళ్లకు ఒక్కో స్కూలుకు 5 ఎకరాలు చొప్పున, రెసిడెన్షియల్ హాస్టళ్లకు అల్లూరులో పది ఎకరాలు అవసరమని సంబంధిత శాఖలు సూచించిన నేపథ్యంలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు భూకేటాయింపు రిక్విజిషన్ అనెక్సర్-11 రూపంలో సంబంధిత శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీల ద్వారా ప్రతిపాదనలు రావాలని ఆమె ఆదేశించారు. భూముల ఫీజిబిలిటీని బట్టి ఆర్డీవోలు, తహసీల్దార్లు తనిఖీలు నిర్వహించి 26 డాక్యుమెంట్లతో కూడిన నివేదికను సమర్పిస్తే ప్రతిపాదనలు ల్యాండ్ మేనేజ్మెంట్ అథారిటీకి పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం క్యాబినెట్ ఆమోదం, జీఓ వెలువడిన తరువాత భూములను సంబంధిత శాఖలకు కేటాయిస్తామని వివరించారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ వంటి ప్రాధాన్యత ప్రాజెక్టులకు అడ్వాన్స్ పొజిషన్ ఇస్తామని, జీఓ వెలువడిన తర్వాతే సంబంధిత భూములను స్వాధీనం చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఙఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విశ్వావసు నామ సంవత్సర దసరా మహోత్సవాలు సందర్భంగా తొలిరోజు ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి సోమవారం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి


**విజయవాడ:- (ఉదయం న్యూస్) 22/09/2025**



ఇంద్రకీలాద్రి పై అమ్మవారిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ అందరికి దసరా శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆధ్యాత్మికత వాతావరణంలో దర్శించుకుంటున్నారని తెలిపారు. పటిష్టమైన ఏర్పాట్లు చేయడం వల్ల ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా భక్తులు అమ్మవారిని దర్శించుకుని వెళ్తున్నారని తెలిపారు. క్యూలైన్లు అన్ని సజావుగా సాగుతున్నాయని .. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రోటోకాల్ దర్శనాలకు ప్రత్యేకంగా స్లాట్లు కేటాయించినట్లు తెలిపారు దాదాపు 4,000 మంది పోలీస్ సిబ్బంది విధుల్లో ఉన్నారని.. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తుల భద్రతను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. సమిష్టి సహకారంతో రాష్ట్ర పండుగను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రత్యేక అధికారులు కూడా ప్రతి సెక్టార్ లోను విధులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. చిన్నచిన్న లోపాలు ఏవైనా ఉంటే వాటిని సరిదిద్దుకొని ముందుకు వెళ్తున్నట్లు మంత్రివర్యులు వివరించారు.

# ప్రజావాణిలో 09 ఫిర్యాదులు డిసిఆర్బీ ఎస్పీ ఉమామహేశ్వర రావు.

**ఉదయం న్యూస్ వనపర్తి**



ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా ఈరోజు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 05 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా డిసిఆర్బి డిఎస్పీ, ఇంచార్జ్ అదనపు ఎస్పీ, ఉమామహేశ్వర రావు కి ఫిర్యాదులు అందించారు.

ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ ఇన్చార్జ్ అదనపు ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా డిసిఆర్బి డిఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 05 ఫిర్యాదులు 2, భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు2,భార్యభర్తల ఫిర్యాదులు1, పరస్పర గొడవకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# రెడ్డి సంఘం అధ్యక్షుడు గా శరభ రెడ్డి


**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**




రెడ్డి కమ్యూనిటీ డెవలప్ మెంట్ కమిటీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు గా మహానంది మండలంకు చెందిన శరభ రెడ్డి నీ నియమిస్తూ ఆర్ సి డి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడువై.సురేంద్ర రెడ్డి నియమకా లేఖను పంపారు. ఆర్సిడిఎస్ జరిపే ప్రతి కార్యక్రమంను విజయవంతంగా పూర్తి చేస్తుండడంతో జిల్లా పదవి ఇచ్చి నట్టు రెడ్డి సంఘం నాయకులు తెలిపారు.రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గా శరభరెడ్డి ఎన్నిక కావడంతో పలువురు రెడ్డి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు..

# మరోసారి 9 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ..

ఏపీ: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు పాలనపై దృష్టి పెడుతూనే.. మరోవైపు ప్రభుత్వ యంత్రాంగం మీద ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలోనే ఇటీవలి కాలంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలపై దృష్టి సారించారు. గత కొన్ని రోజులుగా ఏపీలో సీనియర్ ఐఏఎస్ అధికారుల నుంచి కలెక్టర్లు, ఎస్పీల వరకూ బదిలీలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా మరో 9 మంది ఐఏఎస్ అధికారులను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. పలువురికి పోస్టింగ్ ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు . ఏపీ జెన్‌కో ఎండీగా నాగలక్ష్మిని నియమించారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ ఐజీగా అంబేద్కర్, ఎక్సైజ్ డైరెక్టర్‌గా చామకుర్తి శ్రీధర్ నియమితులయ్యారు. ఆర్ అండ్ ఆర్ డైరెక్టర్‌గా ప్రశాంతి, సీఆర్డీఏ అదనపు కమిషనర్‌గా భార్గవ్ తేజను నియమించారు.



ఇక కృష్ణా జాయింట్ కలెక్టర్‌గా మల్లవరపు నవీన్‌ను ప్రభుత్వం నియమించింది. ఖాదీ గ్రామీణ పరిశ్రమల సీఈఓగా కట్టా సింహాచలం నియమితులయ్యారు. నెల్లూరు జాయింట్ కలెక్టర్‌గా ముగిలి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శిగా మల్లిఖార్జునను నియమిస్తూ ఏపీ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఇటీవల చేపట్టిన బదిలీలలో టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్‌ను మరోసారి నియమించిన సంగతి తెలిసిందే.

అలాగే శ్యామలరావును జీఏడీ ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేశారు. రోడ్లు భవనాలు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కృష్ణబాబును నియమించారు. మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్, రెవెన్యూ, ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేశ్‌కుమార్ మీనా, అటవీ, పర్యావరణశాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండే నియమితులయ్యారు.

అలాగే కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శిగా సౌరభ్ గౌర్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనంతరామ్, ఆంధ్రప్రదేశ్ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది.

పరిశ్రమలు, కార్మికశాఖ కమిషనర్‌గా శేషగిరిబాబు, రెవెన్యూ (ఎండోమెంట్) కార్యదర్శిగా హరి జవహర్‌లాల్‌లను ఏపీ ప్రభుత్వం ఇటీవల నియమించింది. అలాగే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవోగా ధాత్రి రెడ్డి, ఏపీ ఫైబర్‌నెట్ ఎండీగా గీతాంజలి శర్మ, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ ఎండీగా పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ నియమితులయ్యారు. ఇక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఐపీఎస్ రాహుల్ దేవ్ శర్మకు ఏపీఎస్‌బీసీఎల్ ఎండీ, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలతో పాటు డిస్టిలరీస్ అండ్ బ్రేవరీస్ కమిషనర్‌గా పూర్తి బాధ్యతలు అప్పగించారు.

## టీచర్ ఉద్యోగానికి ఎంపికైన రోజువారి కూలి..

ఏపీ: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం మండలం నాగుల్లంక శివారు కాట్రగడ్డకు చెందిన చాట్ల రత్నరాజుకు వివాహమై భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. రత్నరాజు 2014 లో బీఈడీ పూర్తి చేశారు.. 2014, 2018లో డీఎస్సీ రాశారు.. కానీ టీచర్ ఉద్యోగం రాలేదు. బతుకు దెరువు కోసం రత్నరాజు ఏ పని దొరికితే ఆ పనికి వెళ్లారు.. కొంతకాలంగా పెయింటింగ్ పనులు చేస్తున్నారు. రత్నరాజు భార్య కూడా భర్తకు ఆసరాగా నిలిచింది. ఆమె కూడా కూలి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కరోనా కష్టకాలంలో కూడా కూలిపనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకావడంతో మళ్లీ టీచర్ ఉద్యోగంపై ఆశలు చిగురించాయి. రోజూ కూలిపనులకు వెళ్లకపోతే కుటుంబాన్ని పోషించలేని పరిస్థితి.. అలా రోజూ పనులకు వెళుతూనే సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత డీఎస్సీ కోసం చదవడం ప్రారంభించారు రత్నరాజు. టీచర్ ఉద్యోగం సాధించాలి, తన కుటుంబం భవిష్యత్ కళ్ల ముందు కనిపించింది..



ఓవైపు పనులు చేసుకుంటూనే మరోవైపు డీఎస్సీకి సన్నద్ధమయ్యారు. చివరికి అనుకున్నది సాధించారు.. మెగా డీఎస్సీలో 75వ ర్యాంకు వచ్చింది. రత్నరాజు స్కూలు అసిస్టెంట్ (సోషల్) పోస్టు వచ్చింది. తమలాంటి ఎంతోమంది నిరుద్యోగుల కోసం డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు రత్నరాజు ధన్యవాదాలు తెలిపారు. మొన్నటి వరకు కుంచె పట్టి గోడలకు అందమైన రంగులు వేసిన ఆ చేతులు.. ఇప్పుడు ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చదిద్దనున్నాయి. జీవితంలో కష్టాలను తట్టుకుని తన కలను నెరవేర్చుకున్న రత్నరాజు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. రత్నరాజులా మరికొందరు నిరుద్యోగులు కూడా కష్టాలను దాటుకుని ఏపీ డీఎస్సీలో టీచర్ ఉద్యోగాలను సంపాదించారు.

## టీడీపీలోకి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే?..

ఏపీ: 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి దారుణమైన ఓటమి ఎదురైంది. ఆ పార్టీ కేవలం 11మంది ఎమ్మెల్యేలకు పరిమితమైంది. అయితే ఎన్నికల ఫలితాల తర్వాత ఆ పార్టీకి వరుసగా ఎదురు దెబ్బలు తగులుతూనే ఉన్నాయి. వైఎస్సార్‌సీపీ నుంచి నేతలు ఒక్కొక్కరిగా కూటమి పార్టీల్లో చేరిపోతున్నారు. అయితే కొన్ని నెలల పాటూ చేరికలు ఆగిపోగా.. తాజాగా మళ్లీ పార్టీల్లో చేరికల సందడి మొదలైంది. వైఎస్సార్‌సీపీ కి చెందిన ముగ్గురు ఎమ్మెల్సీలు టీడీపీ గూటికి చేరారు. ఇటీవల వైఎస్సార్‌సీపీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా వైఎస్సార్‌సీపీకి చెందిన ఒకరిద్దరు ఎమ్మెల్యేలు కూడా పార్టీ మారబోతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. తాజాగా ఓ మీడియా ఛానల్‌లో వైఎస్సార్‌సీపీకి చెందిన ఓ ఎమ్మెల్యే పార్టీ మారబోతున్నట్లు కథనాలు వచ్చాయి.. టీడీపీవైపు చూస్తున్నారని ప్రస్తావించారు. ఈ క్రమంలో ఆయన స్పందించారు.. వైఎస్సార్‌సీపీని వీడటంపై క్లారిటీ ఇచ్చారు.



తాను పార్టీమారుతున్నట్లు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదన్నారు అరకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం . రాజకీయాలు వదిలేస్తాను కానీ పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు.. తాను, రేగం కుటుంబం కట్టె కాలే వరకు జగనన్నతోనే ప్రయాణం కొనసాగుతుందన్నారు. తనపై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. తాను పార్టీ మారుతున్నానంటూ ఓ ఛానల్‌లో వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తమన్నారు. ఇలా తనపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదన్నారు. అరకు నియోజకవర్గ నేతలు,కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచేది వైఎస్సార్‌సీపీనే అన్నారు.

మీడియాలో వార్తలు రాసేముందు, నిజమని నిర్ధారణ అయ్యాకే ఆ వార్తలను ప్రచురించా లన్నారు. అంతేకానీ తప్పుడు కథనాలు సృష్టించడం సరికాదన్నారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలతో నేతల్లో, కార్యకర్తల్లో ఆ భద్రత భావం కల్పించవద్దని కోరారు. తాను సాధారణ జెడ్పీటీసీ నుంచి ఎమ్మెల్యే స్థాయికి తీసుకొచ్చిన పార్టీని, జగనన్నను, నియోజకవర్గం ప్రజలను మోసం చేయలేనన్నారు. తన ప్రయాణం జగన్‌తోనే కొనసాగుతందన్నారు. రేగం మత్స్యలింగం గతంలో జెడ్పీటీసీగా పనిచేశారు.. 2024 ఎన్నికల్లో అనూహ్యంగా వైఎస్సార్‌సీపీ అరకు టికెట్ ఇవ్వగా.. ఆయన ఘన విజయం సాధించారు.

## ఆర్టీసీ బస్సుల డిక్కీలను అద్దెకు తీసుకోవచ్చు..

ఏపీ: ఏపీఎస్ ఆర్టీసీ వినూత్నమైన ఆలోచన చేసింది.. ఆర్టీసీ బస్సుల్లో డిక్కీలను అద్దెకు ఇవ్వనున్నారు. ఈ డిక్కీలను బుక్ చేసుకుని పార్శిల్స్, కొరియర్స్ రవాణా చేసుకునే అవకాశం కల్పించారు. విజయగనం జిల్లా ఎస్.కోట డిపో పరిధిలోని ఏపీఎస్‌ఆర్టీసీ అల్ట్రా డీలక్స్, అల్ట్రా పల్లెవెలుగు బస్సుల్లో డిక్కీలను అద్దె ప్రాతిపదికన ఇస్తామని జిల్లా ప్రజారవాణాధికారి వరలక్ష్మి తెలిపారు. ఆమె ఎస్ కోట డిపోను సందర్శించారు.. డిపో మేనేజరు కె సుదర్శనరావుతో కలిసి పలు విభాగాలు తనిఖీ చేశారు. అనంతరం డిక్కీలు అద్దె కింద ఇస్తామని ఈ కీలక ప్రకటన చేశారు.



ఏపీఎస్‌ఆర్టీసీ అల్ట్రా డీలక్స్, అల్ట్రా పల్లెవెలుగు బస్సుల్లో డిక్కీలను అద్దెకు తీసుకుని.. అవసరమైన పార్సిల్, కొరియర్ రవాణా చేసుకోవచ్చన్నారు వరలక్ష్మి. అల్ట్రా డీలక్స్, అల్ట్రా పల్లెవెలుగు బస్సులు అరకు, విశాఖ రూట్లలో తిరుగుతున్నాయని.. ఒకవేళ డిక్కీల బుకింగ్ చేసుకోవాలనుకుంటే సంప్రదించాలన్నారు. 'బుకింగ్ అవసరమైన వారు ట్రాఫిక్ సూపరింటెండెంట్ వెంకటరావు (73829 23679), ఎస్.కోట, కొత్తవలస పార్సిల్ పాయింట్లు 91896 76718, 93900 14316ను సంప్రదించాలి' అని సూచించారు. ఆర్టీసీ కార్గో సేవలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఈ సేవలు లాజిస్టిక్ విభాగంలో ఆదాయాన్ని రెట్టింపు చేస్తున్నాయి. విజయనగరం జిల్లాలో 2016లో రోజుకు రూ.4 వేలతో మొదలైన ఆదాయం ఇప్పుడు రూ.1.48 లక్షలకు చేరిందని అధికారులు తెలిపారు. ఈ సేవలను కాంట్రాక్టు పద్ధతిలో 18 ఏజెన్సీలకు అప్పగించారు.. వారికి 15 శాతం కమీషన్ ఇస్తున్నారు. విజయనగరం జిల్లాలోని రెండు డిపోల పరిధిలో ఆరు డీజీటీ వాహనాలు ఈ సేవలను అందిస్తున్నాయి. ప్రతిరోజు సుమారు 500 బుకింగ్‌లు జరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. దీని ద్వారా రోజుకు రూ.1.48 లక్షల ఆదాయం వస్తోంది. ప్రారంభంలో తక్కువ ఆదాయం ఉన్నా, ఇప్పుడు మంచి లాభాలు వస్తున్నాయన్నారు.

## ఆ భూములన్నీ వెనక్కి తీసేసుకోనున్న ప్రభుత్వం..

ఏపీ: ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ మంత్రి టీజీ భరత్ అసెంబ్లీలో ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రభుత్వం భూమిని కేటాయిస్తూ ఉంటుంది. అయితే ఇలా పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వం వద్ద నుంచి భూమిని తీసుకుని.. ఆ తర్వాత పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా ఉన్న కంపెనీల నుంచి భూమిని వెనక్కి తీసేసుకోవాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అసెంబ్లీలో వెల్లడించారు.



రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి, సామాన్య ప్రజానీకానికి ఉపాధి అందించేందుకు ప్రభుత్వాలు పెట్టుబడులను ఆకర్షించే పనిలో ఉంటాయి. ఇందుకోసం కంపెనీలకు పలు ప్రోత్సాహకాలు కూడా అందిస్తుంటాయి. కంపెనీలు తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను ఏర్పాటు చేస్తే.. నలుగురికి ఉపాధి దొరుకుతుందని.. వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయనేది ముఖ్య ఉద్దేశం. ఇందుకోసం పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు తక్కువ ధరకే ప్రభుత్వ భూమిని కేటాయిస్తూ ఉంటారు. లీజుకు లేదా నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని కేటాయిస్తూ ఉంటారు. అయితే ఇలాంటి భూమి విషయంలోనే ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వం నుంచి భూమిని తీసుకున్న సంస్థలు.. పరిశ్రమలను ఏర్పాటు చేయకపోతే.. వారి వద్ద నుంచి భూమిని వెనక్కి తీసుకోవాలని నిర్ణయం తీసుకుంది.

ప్రభుత్వం నుంచి భూమిని తీసుకున్న తర్వాత పరిశ్రమలను అభివృద్ధి చేయకపోతే.. అలాంటి పారిశ్రామికవేత్తల నుంచి భూమిని తిరిగి తీసేసుకోవాలని ప్రభుత్వం నిశ్చయిం చుకుందని ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఈ విధంగా ఇప్పటి వరకూ ప్రభుత్వం నుంచి భూమిని తీసుకుని.. పరిశ్రమ ఏర్పాటులో జాప్యం జరుగుతున్న అనేక సంస్థలను వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అసెంబ్లీలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, వేమిరెడ్డి ప్రశాంతి అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ.. మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ 15 నెలల పాలనలో ఎన్డీఏ ప్రభుత్వం అత్యంత ఆకర్షణీయమైన పారిశ్రామిక విధానాన్ని ఆవిష్కరించిందని, కొత్త పారిశ్రామిక విధానంపై వాటాదారులు కూడా పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారని అన్నారు. దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక విధానాలను ఏపీ ప్రభుత్వం అనుసరిస్తోందని మంత్రి టీజీ భరత్ అన్నారు. సమగ్ర ఆర్థిక అభివృద్ధి కోసం వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటు కోసం ముందుకు వచ్చే పెట్టుబడిదారులకు అదనపు ప్రోత్సాహకాలు అందించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అంగీకరించినట్లు వివరించారు. రైలు, రోడ్లు ఇతర అనుసంధానం లేని ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే వారికి అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు వివరించారు.

చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గత 15 నెలల కాలంలో వివిధ పరిశ్రమల కోసం ఇప్పటి వరకూ పదివేల ఎకరాలకు పైగా భూములను కేటాయించినట్లు వెల్లడించారు. వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో పరిశ్రమల ఏర్పాటు కోసం కేవలం 8 వేల ఎకరాలు మాత్రమే కేటాయించారని వివరించారు. 15 నెలల్లోనే ఇన్ని పెట్టుబడులు వచ్చాయంటే.. యువతకు హామీ ఇచ్చినట్లుగా 20 లక్షల ఉద్యోగాల కల్పనను చేరుకుంటామని మంత్రి వివరించారు.

## కొత్తగా కారవాన్ పార్క్..



ఏపీ: ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం కొత్త ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా కారవాన్ పార్కుల ఏర్పాటు తెరపైకి వచ్చింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇక ఆంధ్రా కశ్మీర్‌గా పేరొందిన లంబసింగి కి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ముఖ్యంగా ఈ వానకాలంలో లంబసింగి అందాలు కొత్త రూపు సంతరించుకుంది. ఈ అందాలను చూడటానికి, ఆస్వాదించడానికి ప్రకృతి ప్రేమికులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. ఈ నేపథ్యంలో లంబసింగిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా లంబసింగిలో పర్యాటకులను ఆకర్షించేందుకు కారవాన్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. లంబసింగిలో కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం తాజంగి సమీపంలోని ఒక ఎకరా ప్రభుత్వ భూమిని అధికారులు కేటాయించారు. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత స్థలాన్ని ఏపీ పర్యాటక శాఖ సీనియర్ ప్రాజెక్టు అధికారులు ఇటీవల పరిశీలించారు. కారవాన్ పార్కు ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో కారవాన్ పార్కులు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఏజెన్సీలో కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం మొత్తం ఐదు ప్రాంతాలను గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు. పాడేరు డివిజన్‌లో మూడు చోట్ల, రంపచోడవరంలో రెండుచోట్ల కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం స్థలాలు గుర్తించామని తెలిపారు. అలాగే అల్లూరి జిల్లాలో మొత్తం 147 హోంస్టేలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు.

మరోవైపు వివిధ రాష్ట్రాలలో అమలవుతున్న కారవాన్ టూరిజం పాలసీలను అధ్యయనం చేసిన తర్వాత ఏపీ ప్రభుత్వం కారవాన్ టూరిజం పాలసీ తేసుంది. కారవాన్ టూరిజం పాలసీలో భాగంగా కారవాన్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. అరకు , భీమిలి వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. గతంలో ఎన్నడూ చూడని ప్రాంతాలకు కూడా సందర్శకులను తీసుకువెళ్లేలా ఈ కారవాన్ పార్కులు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. కావాలనుకున్నప్పుడు విశ్రాంతి తీసుకునేలా ఈ వాహనాలు ఏర్పాటు చేస్తారు. ఇందులో వసతి సౌకర్యాలు, పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయనున్నారు. వాకింగ్ ట్రాక్‌లు, సిట్-అవుట్, బ్యాడ్మింటన్ కోర్టులు వంటి ప్రదేశాలు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంచుతారు. అడవులలోని సుందరమైన ప్రదేశాలు, ప్రాంతాలకు సమీపంలో ఈ కారవాన్ పార్కులను అభివృద్ధి చేస్తారు.

## ఈ జిల్లాల్లో భారీ వానలు..

ఏపీ: ఆదివారం రోజున పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. మరికొన్ని గంటల్లో ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని శనివారం సాయంత్రం ఏడు గంటల సమయంలో ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. అల్లూరి సీతారామరాజు, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని.. ఈ నేపథ్యంలో ప్రజలు చెట్ల కింద నిలబడరాదని సూచించింది. అలాగే ఈదురుగాలులు వీచే సమయంలో హోర్డింగ్స్ కింద నిలబడరాదని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. మరోవైపు ద్రోణి ప్రభావంతో ఆదివారం ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, శ్రీసత్యసాయి, కడప,



అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది.

ద్రోణి ప్రభావంతో ఏపీవ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. నంద్యాల జిల్లాలోని ఉయ్యాలవాడ, మహానందిలోభారీ వర్షం కురిసింది. భారీ వర్షాలతో కోవెలకుంట్ల-జమ్మలమడుగు మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్రావెల్స్ బస్సు వంతెన మధ్యలో చిక్కుకుపోగా.. అధికారులు జేసీబీ సాయంతో బస్సులోని ప్రయాణికుల ను కాపాడి సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. మహానంది మండలంలో పాలేరు వాగు ఉద్ధృతితో సమీప ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు అన్నమయ్య జిల్లా రాయచోటిలో భారీ వర్షం బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిం దే. భారీ వర్షానికి నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వరదనీటిలో కొట్టుకుపోయి గణేష్, షేక్ ముని, ఇలి యాస్, యామిని అనే నలుగురు చనిపోయారు.మృతుల కుటుంబాలకు ఐదేసి లక్షల చొప్పున పరిహారం అందించింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కూడా వ్యక్తిగతంగానూ లక్ష రూపాయల చొప్పున పరిహారం అందించారు.



## వాహన మిత్ర దరఖాస్తుల్లో సమస్యలా..

ఏపీ: ఉచిత బస్సు పథకం అమలుతో ఇబ్బందులు పడుతున్న ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు ప్రభుత్వం వాహన మిత్ర పథకం అమలు చేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆటో రిక్షాతో పాటుగా మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు వాహనమిత్ర పథకం కింద రూ.15,000 ఆర్థిక సాయం అందించనున్నారు. వాహనమిత్ర పథకం కోసం ఇప్పటికే మార్గదర్శకాలు జారీ కాగా.. దరఖాస్తుల స్వీకరణ గడువు కూడా ముగిసింది. సెప్టెంబర్ 17 నుంచి సెప్టెంబర్ 19 వరకూ దరఖాస్తులు స్వీకరించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తులు స్వీకరణ చేపట్టారు. అయితే వాహన మిత్ర పథకం పై సమస్యలు ఉన్న వారు అర్జీ నమోదు చేసుకునేందుకు సచివాలయాలలో తాజాగా ఆప్షన్ ఇచ్చారు. వాహనమిత్ర పథకంలో ఏవైనా సమస్యలు ఉంటే గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ ఆఫీసర్, వార్డు సచివాలయంలో డేటా ప్రాసెసింగ్ సెక్రటరీని సంప్రదించాల్సి ఉంటుంది. ఇక అర్జీ నమోదు కోసం కింది ఆప్షన్లు ఇచ్చారు.

మరోవైపు ఆటో, క్యాబ్స్ వాహనదారులు తమ వాహనాలకు మరమ్మతులు, ఫిట్ నెస్ సర్టిఫికేట్, ఇతర అవసరాల కోసం ప్రభుత్వం ఈ సాయం అందిస్తోంది. సొంత వాహనం ఉండి దానిని నడిపే డ్రైవర్లకు ఈ సాయం అందించనున్నారు. అలాగే ఈ పథకం లబ్ధి పొందాలంటే తెల్లరేషన్ కార్డు తప్పనిసరి. అలాగే కుటుంబంలో ఒకరికి మాత్రమే సాయం అందిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లించేవారు అనర్హులు.వెయ్యి చదరపు అడుగులు మించి స్థిరాస్తులు ఉంటే పథకం వర్తించదు. నెలకు 300 యూనిట్ల లోపు మాత్రమే విద్యుత్ వినియోగం ఉండాలి. రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి.

అలాగే వాహనం ఏపీలోనే రిజిస్టర్ అయి ఉండాలి. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకపోయినా ప్రస్తుతానికి అనుమతిస్తారు. అయితే నెలలోపు ఆ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుంది. వాహనాల పేరు మీద ఎలాంటి పెండింగ్ చలాన్లు ఉండకూడదు. మూడు ఎకరాలలోపు మాగాణి. పదెకరాలలో మెట్ట భూమి ఉండాలి. అంతకు మించి ఉంటే వాహనమిత్ర పథకానికి అనర్హులు అవుతారు. సెప్టెంబర్ 22 నాటికి దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేస్తారు. 24వ తేదీకి తుది జాబితా తయారు చేస్తారు. అనంతరం రవాణా శాఖకు పంపిస్తారు. అక్టోబర్ ఒకటో తేదీ రూ.15000 అకౌంట్లలో జమ చేస్తారు.

## చపాతీ, రోటీలకు ఓ న్యాయం.. ఇడ్లీ, దోసెలకు మరో న్యాయమా... జనసేన ఎమ్మెల్యే రిక్వెస్ట్



ఏపీ: కొణతాల రామకృష్ణ చెప్తున్న ప్రకారం.. ఉత్తరాది ఆహారమైన చపాతీ, రోటీ, పనీర్‌లపై జీఎస్టీని సున్నాగా చేశారు. అదే దక్షిణాది ఆహారమైన ఇడ్లీ, వడ, దోసెల మీద మాత్రం ఐదు శాతం జీఎస్టీ విధిస్తోంది కేంద్రం. ఇది దక్షిణాదిపై పూర్తిగా వివక్షతో ఉన్నట్లుగా ఉందని కొణతాల రామకృష్ణ విమర్శ. ఈ నేపథ్యంలో జీఎస్టీ మండలి సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని కొణతాల రామకృష్ణ.. ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కోరారు. ఈ సందర్భంగా మంచి సలహా ఇచ్చారంటూ ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కొణతాల రామకృష్ణను అభినందించారు. మరోవైపు ఈ అంశం మీద హోటల్ యాజమాన్యాలు సైతం గందరగోళంలో ఉన్నాయి. రోటీ, పరాటాల మీద జీఎస్టీ మినహాయింపు ఇచ్చినట్లు ప్రకటించారని.. కానీ దక్షిణాది ఆహారమైన ఇడ్లీ, దోసె, ఇడియప్పం, ఇతర దక్షిణాది వంటకాలపై క్లారిటీ లేదంటున్నారు. ఈ విషయంలో కేంద్రం సవరణలు చేయాలని కోరుతున్నారు. మరోవైపు మధ్యతరగతి ప్రజలకు ఊరట నిచ్చేలా నిత్యావసరాలపై జీఎస్టీని కేంద్రం భారీగా తగ్గించింది

# నక్క తోక తొక్కిన మంచువారబ్బాయ్



మంచు మనోజ్ .. ప్రస్తుతం ఇండస్ట్రీలో మార్మోగిపోతున్న పేరు. మంచు మోహన్‌బాబు వారసుడిగా ఎంట్రీ ఇచ్చి ఎన్నో సినిమాల్లో హీరోగా నటించినా రాని క్రేజ్ ఒకే ఒక్క సినిమాలో విలన్‌గా చేసి క్రెడిట్ మొత్తం కొట్టేశాడు మనోజ్. తన తండ్రి విలన్‌గా నటించి హీరోగా మారితే.. మనోజ్ మాత్రం రివర్స్‌లో హీరో నుంచి విలన్‌గా మారాడు. వ్యక్తిగత జీవితంలో ఒడిదుడుకులు, ఫ్యామిలీలో ఆస్తి గొడవలతో కొన్నాళ్ల పాటు ఎంతో మనోవేదన అనుభవించిన మనోజ్‌కి ఎట్టకేలకు మంచి రోజులు వచ్చాయి. ఎనిమిదేళ్ల తర్వాత 'భైరవం'తో ఎంట్రీ ఇచ్చిన మనోజ్‌తో ' మిరాయ్ 'తో విలన్‌గా మారాడు. ఈ చిత్రంలో ఆయన నటన ప్రేక్షకుల చేత విజిల్స్ కొట్టించింది. కొన్ని సీన్లలో అయితే హీరో తేజని సైతం డామినేట్ చేసేశాడు. దీంతో మనోజ్‌కి మరిన్ని అవకాశాలొస్తాయని సినీ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. తాజా వార్త వింటుంటే అది నిజమేనని తెలుస్తోంది.

'మిరాయ్' చిత్రం చూసిన వారంతా మనోజ్‌లో ఇంత టాలెంట్ ఉందా అని ఆశ్చర్యపోతున్నారు. ఈ క్రమంలోనే ఆయనకు వరుస ఛాన్సులు క్యూ కడుతున్నాయి. తాజాగా వినిపిస్తోన్న టాక్ ప్రకారం మెగాస్టార్ చిరంజీవి చిత్రంలో మనోజ్ విలన్‌గా నటించనున్నాడట. 'వాల్తేరు వీరయ్య'తో తనకు బ్లాక్‌బస్టర్ అందించిన బాబీతో చిరంజీవి ఓ ప్రాజెక్టు చేయనున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని దసరా రోజున ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ మూవీలో చిరంజీవిని ఢీకొట్టే పాత్రలో మనోజ్‌ని తీసుకోవాలని బాబీ అనుకుంటున్నాడట. ఇందులో విలన్ పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, దీనికి మనోజ్ అయితేనే న్యాయం చేయగలడని ఫిక్స్ అయిన బాబీ ఈ స్పెషల్ కాంబో సెట్ చేస్తున్నాడని ఫిల్మ్ నగర్‌లో టాక్ వినిపిస్తోంది. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రానికి 'మిరాయ్' దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఇటీవలే ఆయన ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

చిరంజీవి, మోహన్‌బాబు మధ్య ఎంతో కాలంగా మంచి అనుబంధం ఉన్న సంగతి తెలిసిందే. ఇద్దరూ కలిసి ఎన్నో చిత్రాల్లో కలిసి నటించారు. కొన్ని సినిమాల్లో చిరంజీవికి మోహన్‌బాబు విలన్‌గానూ నటించారు. అలాంటిది ఇప్పుడు మోహన్‌బాబు కొడుకు చిరంజీవికి విలన్‌గా నటిస్తున్నారన్న వార్త ఇండస్ట్రీలో వైరల్‌గా మారింది. ఈ న్యూస్ తెలిసిన వారంతా మనోజ్ పంట పండినట్లేనని అభిప్రాయపడుతున్నారు.

# అక్కినేని ఫ్యాన్స్‌కి అద్భుతమైన అవకాశం



తెలుగు సినీ పరిశ్రమలో "నట సామ్రాట్"గా చిరస్మరణీయుడైన అక్కినేని నాగేశ్వరరావు పేరు ఎప్పటికీ చెరగని అక్షరాలుగా నిలిచిపోతుంది. కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా నందివాడ మండలం రామాపురంలో జన్మించిన ఆయన చిన్న వయసులో ఎన్నో నాటకాల్లో నటించి వెండితెరపైకి ప్రవేశించారు. సుమారు 75 ఏళ్ల కెరీర్లో కొన్ని వందల చిత్రాల్లో నటించిన ఆయన తన సహజ నటనతో ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేశారు. దేవదాస్, మాయాబజార్, మిస్సమ్మ, ప్రేమనగర్, డాక్టర్ చక్రవర్తి వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు.

ముఖ్యంగా ప్రేమకథా చిత్రాల్లో రొమాంటిక్ హీరోగా తెలుగు తెరపై ఒక ప్రత్యేక ముద్ర వేశారు. నటనతో పాటు తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి అక్కినేని నాగేశ్వరరావు చేసిన సేవలు అమూల్యమైనవి. ఆయన స్థాపించిన

వల్ల తెలుగు సినిమా పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు బదిలీ కావడానికి దోహదపడింది. అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న ఏఎన్నార్ 1990లో దేశ అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో సత్కరించబడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ పురస్కారం అందజేసింది. 2014లో అక్కినేని కుటుంబ చిత్రంగా వచ్చిన 'మనం' ఆయన చివరి చిత్రం. పేగు క్యాన్సర్ బారిన పడిన ఆయన 90 ఏళ్ల వయసులో 2014, జనవరి 22న ఈ లోకాన్ని విడిచారు.

అక్కినేని నాగేశ్వరరావు 101వ జయంతి (సెప్టెంబర్ 22) సందర్భంగా అక్కినేని అభిమానులకు ఆయన వారసులు అదిరిపోయే బహుమతి అందిస్తున్నారు. ఆయన నటించిన చిత్రాల్లో ఎవర్‌గ్రీన్‌గా నిలిచిన డాక్టర్ చక్రవర్తి, ప్రేమాభిషేకం చిత్రాలను మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నెల 20, 21వ తేదీల్లో తెలుగు రాష్ట్రాల్లో ఎంపిక చేసిన థియేటర్లలో ఈ చిత్రాలను ఉచితంగా ప్రదర్శించనున్నారు. ఏఎన్నార్ నటనని చూస్తూ పెరిగిన లక్షలాది మంది ప్రేక్షకులకు, అభిమానులకు ఇది ఓ అపురూప కానుకగా చెప్పొచ్చు. నట సామ్రాట్ మధురమైన నటన చూసి పెరిగిన తరం నుంచి కొత్త తరం వరకు అందరికీ మరిచిపోలేని అనుభూతిని అందించడమే దీని ఉద్దేశమని అక్కినేని కుటుంబం చెబుతోంది. ఈ రెండు చిత్రాల రీ రిలీజ్ టికెట్లు 2025 సెప్టెంబర్ 18 నుంచే బుక్ మై షోలో ఉచితంగా అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్‌లోని పలు థియేటర్లతో పాటు విజయవాడలో స్వర్ణ ప్యాలెస్, వైజాగ్‌లో క్రాంతి థియేటర్, ఒంగోలులో కృష్ణ టాకీస్‌తో పాటు మరికొన్ని నగరాలు, పట్టణాల్లో ఈ చిత్రాలను ప్రదర్శించనున్నారు.

# రెచ్చిపోయిన కిరణ్ అబ్బవరం



టాలీవుడ్ హీరో కిరణ్ అబ్బవరం కొత్త చిత్రం K-ర్యాంప్' టీజర్ విడుదలైంది. జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్న ఈ యూత్ ఫుల్ ఎంటర్టైనర్ లో యుక్తి తరేజా హీరోయిన్ గా నటిస్తోంది. బూతులు, డబుల్ మీనింగ్ డైలాగ్స్, రొమాంటిక్ సీన్స్ తో టీజర్ యూత్ ని ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం అక్టోబర్ 18న దీపావళి సందర్భంగా విడుదల కానుంది. టాలీవుడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా K-ర్యాంప్'. జైన్స్ నాని అనే డెబ్యూ డైరెక్టర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. టైటిల్ తోనే ఇది యూత్ ని ఆకట్టుకునే సినిమా అని చెప్పకనే చెప్పిన చిత్ర బృందం.. తాజాగా ఈ మూవీ టీజర్ ను లాంచ్ చేశారు. బూతులు, డబుల్ మీనింగ్ డైలాగ్స్, రొమాంటిక్ సీన్స్, లిప్ లాక్స్ తో ఒక నిమిషానికి పైగా నిడివితో ఈ టీజర్ కట్ చేశారు. కిరణ్ అబ్బవరం సరసన యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. నరేష్, సాయి కుమార్, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్లపై సినిమా రూపొందుతోంది. దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న ఈ చిత్రం థియేట్రికల్ రిలీజ్ కాబోతోంది.

## అల్లు అరవింద్‌పై సెటైర్లు..

# క్లారిటీ ఇచ్చిన బండ్ల గణేష్



నటుడు, నిర్మాత బండ్ల గణేష్ మైక్ అందుకుంటే ఎలా మాట్లాడతారో మనందరికీ తెలుసు. ఈశ్వరా.. పరమేశ్వరా.. పవనేశ్వరా అంటూ గతంలో సినీ ఫంక్షన్స్ లో ఆయన ఇచ్చిన స్పీచులు ఇప్పటికీ వైరల్ అవుతుంటాయి. అందుకే ఆయన స్పీచుల కోసం వెయిట్ చేస్తుంటారు. అయితే కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న బండ్లన్న.. సినిమా ఈవెంట్స్ లోనూ పెద్దగా కనిపించడం లేదు. తాజాగా 'లిటిల్ హార్ట్స్' సక్సెస్ సెలబ్రేషన్స్ లో పాల్గొన్న ఆయన, ఎప్పటిలాగే తన మాటలతో ఆకట్టుకున్నారు. అయితే ఈ సందర్భంగా అగ్ర నిర్మాత అల్లు అరవింద్ పై చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. దీనిపై బండ్ల క్లారిటీ ఇచ్చారు. బండ్ల గణేష్ మాట్లాడుతూ.. "కష్టాలు కన్నీళ్లు బాధలు.. అన్నీ ప్రిపేర్ అయ్యి సినిమా ఇండస్ట్రీకి రావాలి. కొన్ని వందల కోట్లలో ఎవరో ఒకరికి అన్నీ దక్కుతాయి. ఒక స్టార్ కమెడీయన్ కి కొడుకుగా పుడతాడు.. ఒక మెగాస్టార్ బామ్మర్దిగా ఉంటాడు.. ఒక ఐకాన్ స్టార్ కి తండ్రిగా ఉంటాడు. అలా వంద కోట్లలో ఒకడు ఉంటాడు. కానీ మనందరం కష్టపడాల్సిందే.. తప్పదు. ఆయన మాత్రం ఎప్పుడూ కాలు మీద కాలు వేసుకుంటాడు. ఆయన ఎవరికీ అందుబాటులో ఉండడు. ఆయన అనుకున్నవారికి అందుబాటులోకి వెళ్తాడు. అదీ జీవితం అంటే. అంత మహర్జాతకుడ్ని నా జీవితంలో చూడలేదు. ఇక చూడను కూడా. ఆయన జీవితాన్ని అంత అద్భుతంగా ప్లాన్ చేసుకున్న అల్లు అరవింద్ ఇక్కడకు రావటం సంతోషంగా ఉంది" అని అన్నారు. "లిటిల్ హార్ట్స్ సినిమాని రిలీజ్ చేసిన బన్నీ వాసుని, వంశీని అభినందించాలి. ఇలాంటి చిన్న సినిమాకి కోటిన్నర ఖర్చు పెట్టి జనాల్లోకి తీసుకెళ్లారు. మామూలు విషయం కాదు. నిర్మాతను ఎంత అభినందించాలో, వీళ్ళిద్దరినీ అంతే అభినందించాలి. అల్లు అరవింద్ కష్టపడకుండానే ఈ స్థాయికి వచ్చారనే విధంగా బండ్ల మాట్లాడటం సరికాదని పలువురు నెటిజన్లు కామెంట్లు చేశారు.

# ఎన్టీఆర్‌కు గాయాలు..



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో NTR Neel సినిమాలో నటిస్తున్నారు. అయితే, తాజా సమాచారం ప్రకారం, హైదరాబాద్‌లో ఒక కమర్షియల్ యాడ్ షూట్‌లో పాల్గొన్న తారక్ కాలికి స్వల్ప గాయమైందని వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ భారీ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి NTR Neel అనే వర్కింగ్ టైటిల్ తో పిలుచుకుంటున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే తాజాగా షూటింగ్ లో తారక్ గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. సినిమా సెట్స్ లో కాకుండా, ఓ యాడ్ షూటింగ్‌లో ఆయనకు దెబ్బలు తగిలినట్లుగా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఎన్టీఆర్ బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న ఓ కంపెనీ కోసం హైదరాబాద్‌లో కమర్షియల్ యాడ్ షూట్ చేస్తున్నారట. ఈ క్రమంలోనే ఆయన కాలికి స్వల్ప గాయమైందని వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించిన పూర్తి తెలియాల్సి ఉంది. తారక్ కు గాయాలు అయ్యాయనే వార్త విని అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని పోస్టులు పెడుతున్నారు.


# ఓటీటీలోకి వచ్చేసిన 'మహావతార్ నరసింహా'..

బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించిన 'మహావతార్ నరసింహ' చిత్రం ఓటీటీలోకి వచ్చేస్తోంది. కేవలం 15 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా, ఏకంగా 320 కోట్ల రూపాయలు వసూలు చేసి సంచలనం సృష్టించింది. థియేటర్లలో దుమ్మురేపిన ఈ యానిమేషన్ మూవీ ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. మరికొన్ని గంటల్లో ఓటీటీలో విడుదల కానున్న ఈ చిత్రం డిజిటల్ స్క్రీన్‌పై కూడా ట్రెండ్ సృష్టిస్తుందో లేదో చూడాలి. ఎన్నో సంచలనాలకు కేంద్ర బిందువుగా మారింది. రూ.40 కోట్ల బడ్జెట్ తో రూపొందిస్తే, ప్రపంచ వ్యాప్తంగా ఏకంగా రూ. 320 కోట్లు వసూలు చేసి సెన్సేషన్ క్రియేట్ చేసింది. అయితే ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలో అలరించడానికి సిద్ధమైంది. తాజాగా ఈ మూవీ డిజిటల్ ఫ్లాట్ ఫామ్ లోకి వచ్చేసింది.



'మహావతార్ నరసింహ' సినిమా నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా అందుబాటులోకి వచ్చింది. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ వంటి పలు ప్రధాన భారతీయ భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. సెప్టెంబర్ 19న మధ్యాహ్నం 12:30 గంటల నుంచి ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్ ప్రారంభమైంది. థియేటర్లలో ఘన విజయం సాధించిన ఈ యానిమేషన్ మూవీకి స్మాల్ స్క్రీన్స్ పైనా మంచి రెస్పాన్స్ వస్తోంది. కొన్ని వారాల పాటు నెట్ ఫ్లిక్స్ టాప్ ట్రెండ్స్ ఉండే అవకాశం ఉంది. నరసింహ పురాణం, విష్ణు పురాణం, శ్రీమద్ భాగవత పురాణం ఆధారంగా 'మహావతార్ నరసింహ' సినిమా తెరకెక్కింది. మహావతార్ సినిమాటిక్ యూనివర్స్‌లో మొదటి చిత్రంగా డైరెక్టర్ అశ్విన్ కుమార్ ఈ చిత్రాన్ని రూపొందించారు. జయపూర్ణ దాస్ స్టోరీ రాశారు.

# నాగ్ అశ్విన్ పోస్ట్ వెనకున్న ఆంతర్యం?




'కల్కి 2898 చిత్రం బాక్సాఫీస్ దగ్గర రూ. 1000 కోట్ల క్లబ్ లో చేరింది. దీంతో పార్ట్-2పై అందరిలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్, నాగ్ అశ్విన్ కలిసి బిగ్ స్క్రీన్ మీద ఈసారి ఎలాంటి మ్యాజిక్ చేస్తారో అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సెకండ్ పార్ట్ లో దీపిక పదుకొనే పాత్రకు అధిక ప్రాధాన్యత ఉంది. అయితే ఉన్నట్టుండి 'కల్కి 2' నుంచి దీపికని తొలగించడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా దీని గురించే చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నాగ్ అశ్విన్ షేర్ చేసిన ఓ పోస్ట్ చర్చనీయాంశంగా మారింది.

సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా దీపికను తొలగించడం గురించే పోస్టులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో డైరెక్టర్ నాగ్ అశ్విన్ షేర్ చేసిన ఓ పోస్ట్ చర్చనీయాంశంగా మారింది.

'కల్కి 2898 సినిమాలో కృష్ణుడు పాత్ర ఎంట్రీ సీన్‌ను నాగ్ అశ్విన్ తన ఇన్స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశారు. అందులో "అశ్వత్థామా.. కర్మ నుంచి ఎవరూ తప్పించుకోలేరు.. నీ కర్మను నువ్వు అనుభవించ క తప్పదు" అంటూ అశ్వత్థామను కృష్ణుడు హెచ్చరిస్తాడు. దీన్ని నాగి షేర్ చేస్తూ ఓ ఇంట్రెస్టింగ్ క్యాప్షన్ పెట్టారు. "జరిగిన దాన్ని మీరు మార్చలేవు.. కానీ తర్వాత ఏం జరగాలో మీరు ఎంచుకోవచ్చు" అని రాసుకొచ్చారు. దీపికా పదుకొనేని 'కల్కి 2' నుంచి తీసేస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే నాగ్ అశ్విన్ ఇలా కర్మ సిద్ధాంతం గురించి పోస్ట్ పెట్టడంతో.. ఆమెను ఉద్దేశించే ఈ పోస్ట్ పెట్టారని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. దీపికాని ఎందుకు తప్పించారనేది మేకర్స్ చెప్పలేదు కానీ.. నాగి పోస్ట్ చూస్తుంటే ఆమె వల్ల బాగానే ఇబ్బంది పడినట్లు అర్థమవుతోందని అంటున్నారు.

'కల్కి 2' సినిమా నుంచి దీపికా పదుకొనేని తప్పించడంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. దీపిక తన రెమ్యునరేషన్ 25 శాతం పెంచారని, తనతో పాటు తన పర్సనల్ టీంకి కూడా ఫైవ్‌స్టార్ సదుపాయాలు కల్పించాలని కోరారని టాక్ వినిపిస్తోంది. అంతేకాకుండా రోజుకు 7 గంటలు మాత్రమే వర్క్ చేస్తాననే కండీషన్ పెట్టినట్లుగా కూడా చెప్పుకుంటున్నారు. పారితోషికం విషయంలో మేకర్స్ కాస్త వెనక్కి తగ్గినప్పటికీ, ఆమె ఇతర డిమాండ్స్ కారణంగా ప్రాజెక్ట్ నుంచి తొలగించినట్లుగా ప్రచారం జరుగుతోంది.

ఇందులో నిజమెంతనేది తెలియదు కానీ, వైజయంతీ మూవీస్ పెట్టిన పోస్టుని బట్టి ఆమెకు కమిట్మెంట్ లేకపోవడం వల్లనే దర్శక నిర్మాతలు ఈ నిర్ణయం తీసుకున్నారనే విషయం స్పష్టమవుతోంది.

# సెకండ్ వీక్‌లోకి మిరాయ్..



యంగ్ హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా, మంచు మనోజ్ శక్తివంతమైన విలన్‌గా నటించారు. సెప్టెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా కేవలం ఐదు రోజుల్లోనే 100 కోట్ల మార్క్ దాటగా, 7 రోజుల్లో రూ.112.10 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో స్పెషల్ పోస్టర్ ద్వారా షేర్ చేశారు. తెలుగు సినీ రంగంలో కొత్త ప్రయోగాలకు ఎప్పుడూ ఆదరణ లభిస్తూనే ఉంటుంది. మంచి కంటెంట్‌తో వస్తే హీరో ఎవరన్నది పట్టించుకోకుండా హిట్ చేస్తామని ప్రేక్షకులు మరోసారి నిరూపించారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణే 'మిరాయ్'. తేజ సజ్జా హీరోగా, మంచు మనోజ్ శక్తివంతమైన విలన్ పాత్రలో నటించిన ఈ చిత్రం వసూళ్ల పరంగా మాత్రమే కాకుండా, కంటెంట్ పరంగా కూడా ప్రశంసలు అందుకుంది. సైన్స్ ఫిక్షన్, యాక్షన్, భావోద్వేగాల మేళవింపుగా సాగే ఈ కథలో 'మహాబీర్ లామా' పాత్రలో మంచు మనోజ్ కొత్తగా కనిపించగా తేజ సజ్జా మరోసారి తన నటనతో యూత్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని విజువల్స్, కథనం, టెక్నికల్ ప్రెజెంటేషన్‌తో కొత్త రేంజ్‌లో సినిమాను తీర్చిదిద్దాడు. వీఎఫ్ఎక్స్ వర్క్, యాక్షన్ సీక్వెన్సులు హాలీవుడ్ స్థాయిలో ఉండటంతో ప్రేక్షకులు వెండితెరపై మళ్లీ మళ్లీ చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ భారీ బడ్జెట్‌తో రాజీ లేకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,